


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఛాంపియన్స్ ట్రోఫీలో
భారత్ బోణీ
- శుభమన్ గిల్ సెంచరీ
- బంగ్లాదేశ్‌పై
6 వికెట్లతో విజయం

19

# ఆందోళన వద్దు!

## మిర్చి రైతును అన్ని విధాలా ఆదుకుంటా




- ధరల పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంవల్లే ఈ దుస్థితి
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించాం
- పోలవరం జలాలు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్రసాయం కోరాం
- సముద్రంలోకి పోతున్న వృథా నీటినే వినియోగిస్తున్నాం..
- చిట్టచివరినున్న ఏపీకి అలాంటి అవకాశం ఉంది
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

- వివరాలు 2లో...



## ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా

### 'రామ్‌లీలా'లో అట్టహాసంగా సాగిన ప్రమాణ స్వీకారోత్సవం

- బీజేపీలో 5వ మహిళా ముఖ్యమంత్రిగా రికార్డు

మంత్రులుగా పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా,
- రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ ప్రమాణం
- హాజరైన ప్రధాని మోదీ, పలువురు సీఎంలు, కేంద్రమంత్రులు
- ఏపీనుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ హాజరు
- 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా రెపరెపలు

3



## విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

ఏపీఈఆర్సీ ఛైర్మన్ ప్రకటన

4

### లోపలి పేజీల్లో..

వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే..
**జాతికి అంకితం పేరిట జగన్ డ్రామాలు**
- మంత్రి నిమ్మల ధ్వజం
6

**జగన్‌కు భద్రత తగ్గించలేదు**
మిర్చి ధరపై మాట్లాడే అర్హత ఆయనకు లేదు: మంత్రి గొట్టిపాటి
8

**కష్టాల్లో ఫైబర్‌నెట్**
గత నెలలో రూ.377 కోట్ల జరిమానా
- ఆ విషయం నా దృష్టికి తీసుకురాలేదు
- ఆ ముగ్గురు అధికారులు తొలగింపునకు అభ్యంతరమేంటి?
- ఫైబర్ నెట్ ఛైర్మన్ జి.వి.రెడ్డి
10

**రైతులకు ఐదేళ్లలో ఏం చేశావు?** 7
జగన్‌రెడ్డికి మంత్రి సవిత కౌంటర్



పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో..

## పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్‌ల స్థానంలో ఒకటే యాప్
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్ల వ్యవస్థ
- పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

4

## టమాటా ధరల పతనంపై తక్షణ చర్యలు



- మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోళ్లు
- రైతు బజార్లలో విక్రయం
- అవసరం మేరకు పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి
- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

4

ప్రజల్లో ఆందోళనలు సృష్టించే కుట్రతోనే

## మిర్చి ధరలపై జగన్ రాద్ధాంతం

6

- భద్రత పేరుతో డ్రామాలు సిగ్గుచేటు: మంత్రి కొల్లు

## ఐదేళ్లు దుష్టపాలన సాగించి నేడు నీతి కబుర్లా?



- మీ తప్పుడు పనులకు పోలీసులు సెక్యూరిటీ ఇస్తారా?
- జగన్‌రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఫైర్


10



## జగన్ చెంపచెళ్లు!!

- ఏడాదిపాటు విద్యుత్ భారాలు ఉండవన్న ఏపీఈఆర్సీ
- డిస్కంల రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12632 కోట్లు
- జగన్ పాపాలను భరించడానికి సిద్ధపడిన చంద్రబాబు సర్కారు
- భరించాల్సిన నష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం...
- బాబును మళ్లీ రప్పించింది అందుకేనంటూ జనంలో ఆనందం

5



చైతన్యరథం

# ఆందోళన వద్దు!

## మిర్చి రైతును అన్ని విధాలా ఆదుకుంటా

- ధరల పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడా
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంవల్లే ఈ దుస్థితి
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించాం
- పోలవరం జలాలు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్రసాయం కోరాం
- సముద్రంలోకి పోతున్న వృథా నీటినే వినియోగిస్తున్నాం..
- చిట్టచివరినున్న ఏపీకి అలాంటి అవకాశం ఉంది
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



ఢిల్లీ (చైతన్య రథం): 'మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధర పతనంపై కేంద్రంతో మాట్లాడాం. పరిస్థితిని త్వరలోనే కేంద్రం సమీక్షించనుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలోవున్న సీఎం చంద్రాబాబు.. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఎప్పుడూ లేనివిధంగా ఈసారి మిర్చి ధర పడిపోయింది. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు దిగజారాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లా. కేంద్రమంత్రికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు సమస్యలు వివరించా. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్షిస్తారు' అని చంద్రబాబు స్పష్టం చేశారు. మిర్చి పరిస్థితిపై శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లిన అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు.


### రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం

'ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉంది. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చింది. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ యేడాది రాష్ట్రంలో మిర్చి సాగైంది. ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడం ముఖ్య ఉద్దేశం. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటా. ఇప్పటికే కేంద్రానికి మూడుసార్లు లేఖలు రాశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారు. మా ప్రధాన ఉద్దేశం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చాం. రైతులు నష్టపోకుండా ఏంచేయాలో చేస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.



*తప్పు చేసినవారి విషయంలో చట్టం తప్ప, రాజకీయ జోక్యముండదు. ఎవరు తప్పు చేసినా, చట్టం తన పని తాను చేసుకుపోతుంది.*

**వైసీపీ జగన్‌కు సీఎం చంద్రబాబు అల్టిమేటమ్**



*మిర్చి రైతులని ఆదుకోవాలని కేంద్ర మంత్రిని కలిసి చెప్పాను. రైతులను ఏవిధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అదీ ఐసీఏఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా ధర నిర్ణయిస్తున్నారు. సాగు ఖర్చులను రియలిస్టిక్‌గా లెక్కలువేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. ధరల స్థిరీకరణ కోసం ఏంచేయాలో రాష్ట్ర ప్రభుత్వం తరపునుండి కూడా ఆలోచిస్తా.*


**మిర్చి రైతుకు సీఎం చంద్రబాబు ధైర్యం**

### పట్టించుకోని వాళ్లూ ప్రశ్నిస్తున్నారు..

'పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయి. ఒక్కోసారి పెరుగుతాయి. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నాం. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకూ వర్తిస్తుంది. కానీ పోటీలో మేం లేంకాబట్టి మాకు వర్తించదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ వెళ్లొద్దని చెప్పినా వినకుండా వెళ్లారు. ఇల్లీగల్ పనులు చేసి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణగా ఉండాలా? నేరాలు చేస్తుంటే మీ వెనక పోలీసులు రావాలా?' అంటూ ఎమ్మెల్యే జగన్ వైఖరిని ముఖ్యమంత్రి దునుమాడారు.


### జల్ జీవన్, పోలవరంపై చర్చ

జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్‌జీవన్ మిషన్, పోలవరంపై చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 'పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయి. 2027నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానంపైనా చర్చించాం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరవులేకుండా ఉంటుంది. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది లక్ష్యం. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్కశాతం కూడా ఉపయోగించుకోలేదు. రాష్ట్రానికి రూ.27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పైపులైన్ల ద్వారా కాకుండా బోరుబావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రమిచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను యూపీ ఖర్చు చేసింది. గుజరాత్‌లో ఇంటింటికీ కుళాయి ద్వారా నిరంతరంగా నీళ్లు ఇస్తున్నారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచింది. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27వేల కోట్లు మాత్రమే వస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.



*రైతులను ఏనాడూ పట్టించుకోనివాళ్లు సైతం ఇప్పుడొచ్చి ప్రశ్నిస్తున్నారు. మిర్చి రైతులను ఆదుకోవడం కోసం, గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో మిర్చి రైతులకు ఇబ్బందులు వస్తే, చరిత్రలో మొదటిసారి ఎవరూ చేయని విధంగా రూ.138 కోట్లు ఇచ్చాం. మళ్లీ ఈరోజు కూడా మిర్చి రైతులకు ఏ కష్టమొచ్చినా ఆదుకునేది మేమే.*

**జగన్ రాజకీయంపై చంద్రబాబు ఫైర్**



*పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే నదుల అనుసంధానంపైనా చర్చించాం. రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ అమలు గురించీ చర్చించాం. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు. ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేము కొత్తగా డీపీఆర్ రూపొందించి జల్‌జీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం.*


**జల్ జీవన్ మిషన్‌పై సీఎం చంద్రబాబు**

### తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం

'గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏవిధంగా నష్టపోతారో జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చాం. కేంద్రమిచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుంది. కానీ గత ప్రభుత్వం చేతకాని పాలనవల్ల సమస్యలు వచ్చి పడ్డాయి. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఏపీ చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వృథా గా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించు కునే అవకాశం ఉంది. వాటినే వాడుకుంటున్నాం. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో పని చేస్తోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



*ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు, కోడ్ ఉల్లంఘించి పనులు చేస్తే అది ఇల్లీగల్. నువ్వు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణ ఇవ్వాలంటే ఎలా? నువ్వు చేసే నేరాలకు పోలీసులు కూడా బలి అవ్వాలా?*

**జగన్‌ను నిలదీసిన సీఎం చంద్రబాబు**






# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా

## 'రామ్‌లీలా'లో అట్టహాసంగా సాగిన ప్రమాణ స్వీకారోత్సవం

- బీజేపీలో 5వ మహిళా ముఖ్యమంత్రిగా రికార్డు
- మంత్రులుగా పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ ప్రమాణం
- హాజరైన ప్రధాని మోదీ, పలువురు సీఎంలు, కేంద్రమంత్రులు
- ఏపీనుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ హాజరు
- 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా రెపరెపలు





ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు.

ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25వేలమంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతోపాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు.

### రేఖా గుప్తా ప్రస్థానమిది..

హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌గామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే (1992) ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘ కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌదరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్ గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపానుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీలనుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

### అదృష్ట 'రేఖ'.. అలా కలిసొచ్చింది!

కొత్త ఒరవడికి కొనసాగింపుగా ఢిల్లీ సీఎం పదవికి రేఖా గుప్తాను అనూహ్యంగా ఎంపిక చేసింది బీజేపీ. దీంతో ఆమె ప్రమాణస్వీకారం చేయడం.. బాధ్యతల స్వీకరణ,తొలి క్యాబినెట్ భేటీ నిర్వహణవంటి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. తొలుత పర్వేశ్‌వర్మ, విజేందర్‌గుప్తా వంటి సీనియర్ నేతల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ..శాలిమార్బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖాగుప్తాను అధిష్ఠానం ఎంపిక చేయడం వ్యూహాత్మకమే. ఈవిషయంలో ఆమెకు సామాజిక వర్గంతోపాటు భాజపా నిర్దేశించుకున్న పలు అంశాలు అదృష్టంగా మారాయని చెప్పాలి.


ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మహిళా సాధికారతగురించి భాజపా ప్రధానంగా ప్రస్తావిస్తూ వచ్చింది. ఇదే అంశాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఢిల్లీ సీఎం పీఠాన్ని రేఖాగుప్తాకు అప్పగించింది. గతంలో భాజపా నుంచి ఎంఎల్ ఖురానా (పంజాబీ), సాహెబ్ సింగ్(జాట్),సుష్మా స్వరాజ్(బ్రాహ్మణ) వంటి నేతలు సీఎంలుగా పనిచేయడంతో.. ఢిల్లీలో బలంగా ఉన్న వైశ్యవర్గానికి ఈసారి ప్రాధాన్యమివ్వాలనే భాజపా అగ్రనాయకత్వం ఉద్దేశంకూడా రేఖకు కలిసొచ్చిన విషయమే. దీనికితోడు భాజపా పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపే మొగ్గు చూపినట్లు ప్రచారం జరుగుతోంది.

ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా పనిచేసిన సీనియర్ నేత విజేందర్ గుప్తా సీఎం రేసులో ముందు వరుసలో ఉన్నట్లు ప్రచారం జరిగినా..భాజపా అగ్రనాయకత్వం నిర్దేశించుకున్న అంశాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆయనకు స్పీకర్ పదవినిఅప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది. రేఖా గుప్తా క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నేత కావడం.. ఆమెలో సంస్థాగత, నాయకత్వ నైపుణ్యాలను అధిష్ఠానం గుర్తించడం, ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘ అధ్యక్షురాలిగా క్యాంపస్ రాజకీయాల్లో క్రియాశీలంగా పనిచేసిన అనుభవం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆమెకు సీఎం పగ్గాలు అప్పగించినట్టు జాతీయ మీడియాలో చర్చ జరుగుతోంది.





## అభినందనలు



ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేఖాగుప్తాజీకి అభినందనలు. పరివర్తనాత్మక నాయకత్వం మరియు ప్రజలకు అంకితమైన సేవతో మీరు విజయవంతమైన పదవీకాలం గడపాలని నేను కోరుకుంటున్నాను.

**- నారా చంద్రబాబు నాయుడు,**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంతి**

చైతన్యరథం

## పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో..

# పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్‌ల స్థానంలో ఒకటే యాప్
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్ల వ్యవస్థ
- పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్‌లో పూర్వ విద్యార్థిసంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్‌లు, స్టెమ్ ల్యాబ్‌లు, స్కూల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### ఒకటే డ్యాష్ బోర్డ్

ఉపాధ్యాయులకు ఇప్పుడున్న 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్‌ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డ్యాష్ బోర్డ్ రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్ఠస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్‌కు ఒక టీచర్‌ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## టమాటా ధరల పతనంపై తక్షణ చర్యలు

- మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోళ్లు
- రైతు బజార్లలో విక్రయం
- అవసరం మేరకు పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి
- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో టమాటా ధరల పతనం దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. టమాటాను రైతుల నుంచి ప్రభుత్వమే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు గురువారం సాయంత్రం మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, సంబంధిత జిల్లాల జాయింట్ కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెటింగ్ శాఖ శుక్రవారం నుంచి రైతుల దగ్గర టమాటా కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో నేరుగా విక్రయించాలని, పొరుగు రాష్ట్రాలకు అవసరం మేరకు ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే రవాణా సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల మార్కెటింగ్ అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్లు, రైతు బజార్ల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేకంగా కృషి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగు దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు. టమాటా కొనుగోళ్లకు అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించాలని, పరిస్థితి తనకు నేరుగా ఎప్పటికప్పుడు తెలియచేయాలని ఆదేశించారు.

## నేడు ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఎంవోయూ

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత వెల్లడి
- చేనేత వస్త్రాల విక్రయాల పెంపే లక్ష్యంగా ఒప్పందం
- ఆప్కో, కో ఆప్టెక్స్ షోరూమ్‌ల్లో ఏపీ, తమిళనాడు చేనేత వస్త్రాల విక్రయాలు
- ఒప్పందంతో నేతన్నలకు ఎంతో మేలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెటింగ్ కల్పించే లక్ష్యంలో భాగంగా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత కార్మికులకు 365 రోజుల పాటు పని కల్పిస్తూ...వారు ఆర్థికంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత ఉత్పత్తుల అమ్మకాలకు మార్కెటింగ్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రానికి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ మధ్య ఎంవోయూ చేసుకోవాలని నిర్ణయించామన్నారు. తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ మంత్రి ఆర్.గాంధీ సమక్షంలో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆప్కో, కో ఆప్టెక్స్ ఎండీలు శుక్రవారం ఈ మేరకు ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని మంత్రి సవిత తెలిపారు. ఈ ఎంవోయూతో రెండు చేనేత ఏజెన్సీలు తమ ఉత్పత్తులను కలిపి విక్రయాలు చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. కో ఆప్టెక్స్‌కు చెందిన చేనేత వస్త్రాలైన డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్, డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరణి సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తామన్నారు. మన రాష్ట్రానికి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీర వంటి చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌ల్లో విక్రయిస్తారన్నారు. ఈ ఎంవోయూతో చేనేత వస్త్రాల అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయని, ఏపీ చేనేత ఉత్పత్తులు కో ఆప్టెక్స్‌తో కలిసి ప్రపంచ మార్కెట్‌లోకి వెళ్లబోతున్నాయని మంత్రి వెల్లడించారు. ఆప్కో, కో ఆప్టెక్స్ చేనేత ఉత్పత్తులు ఒకే షోరూమ్ లో లభ్యం కావడంతో, వినియోగదారుడు తనకు కావాల్సిన, నచ్చిన వస్త్రాలను ఒకే దగ్గర కొనుగోలు చేసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడంలో కో ఆప్టెక్స్‌తో చేసుకోబోయే ఎంవోయూ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఎంవోయూలు చేసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత కార్మికుల ఆర్థిక వృద్ధితో పాటు చేనేత రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపడవే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.


## విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

**ఏపీఈఆర్సీ చైర్మన్ ప్రకటన**

తిరుపతి (చైతన్యరథం): ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీ ఈఆర్సీ) చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ ప్రకటించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌ను ఏపీఈఆర్సీ చైర్మన్ గురువారం విడుదల చేశారు. ఏవిభాగంలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని స్పష్టంచేశారు. మార్చి 31 లోపు టారిఫ్‌లు విడుదల చేయాల్సి ఉన్నా.. ఫిబ్రవరి లోనే విడుదలచేస్తున్నామన్నారు. మూడుడిస్కంల ద్వారా రాబడి అంచనా.. రూ.44,323 కోట్లు కాగా, వ్యయ అంచనా రూ.57,544 కోట్లు అని చైర్మన్ తెలిపారు. రాబడివ్యయాల మధ్య అంతరం రూ.12,632కోట్లుగా ఉందని వెల్లడించారు. అంతరాన్ని భరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.



# జగన్ చెంపచెళ్లు!!



- ఏడాదిపాటు విద్యుత్ భారాలు ఉండవన్న ఏపీఈఆర్సీ
- డిస్కంల రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12632 కోట్లు
- జగన్ పాపాలను భరించడానికి సిద్ధపడిన చంద్రబాబు సర్కారు
- భరించాల్సిన నష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం...
- బాబును మళ్లీ రప్పించింది అందుకేనంటూ జనంలో ఆనందం

అమరావతి (చైతన్య రథం):

విద్యుత్ ఛార్జీల పెంపు లేదంటూ ఏపీఈఆర్సీ చేసిన తాజా ప్రకటన –గత ప్రభుత్వ విధ్వంస పాలకుడి ముఖాన ఈడ్చి గుద్దినట్టేవుంది. విద్యుత్ భారాలను తగ్గిస్తానన్న పబ్లిక్ ప్రమాణాలతో అధికారంలోకి వచ్చి.. గద్దెనెక్కిన మరుక్షణం నుంచే రాష్ట్ర ప్రజలను రాచి రంపాన పెట్టిన చరిత్ర జగన్‌ది. ఐదేళ్ల పాలనా కాలంలో తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచడమే కాకుండా.. అస్మదీయులకు దోచిపెట్టిన మొత్తాలను వ్యవస్థ నష్టాలుగా చూపించి.. ప్రజలపై పెనుభారం మోపిన నిస్సిగ్గుల జగన్‌కు –కూటమి ప్రభుత్వం ఇస్తోన్న అతి పెద్ద కౌంటర్.. విద్యుత్ భారాలు మోపడం లేదన్న ప్రకటన. మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి అంచనా.. రూ.44,323 కోట్లు కాగా, వ్యయ అంచనా రూ.57,544 కోట్లుందని, రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12,632 కోట్లను భరించడానికి ప్రభుత్వం అంగీకరించడం వల్లే ప్రజలపై విద్యుత్ భారాలు లేవన్నది ఏపీఈఆర్సీ చేసిన ప్రకటన సారాంశం. ప్రజలు ఎంత విలవిల్లాడుతున్నారన్న స్పృహలేకుండా.. అదేపనిగా విద్యుత్ భారాలు మోపుతూ వచ్చిన విధ్వంసకారుడికి –చంద్రబాబు సర్కారు ఇచ్చిన స్ట్రోక్ ఇదే. ఏదేమైనా.. రాష్ట్ర ప్రజలకు ఏపీఈఆర్సీ చల్లని దొరువులాంటి మాట చెప్పింది. అది –ముఖ్యమంత్రి చంద్రబాబు చలవతో!!

ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదంటూ ఈఆర్సీ ఛైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్ గురువారం ప్రకటించారు. తాజాగా 2025–26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌ను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ విడుదల చేశారు. ఏ విభాగంలోనూ విద్యుత్ ఛార్జీలు పెంచడంలేదని స్పష్టం చేశారు. టారిఫ్‌లు విడుదల చేయడానికి మార్చి 31 వరకూ సమయమున్నా.. ఫిబ్రవరిలోనే విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి అంచనా.. రూ.44,323 కోట్లు కాగా, వ్యయ అంచనా రూ.57,544 కోట్లుగా ఛైర్మన్ పేర్కొన్నారు. రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12,632 కోట్లుగా ఉందని వెల్లడిస్తూ.. ఆ అంతరాన్ని భరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఠాకూర్ వెల్లడించారు. నిజానికి టారిఫ్‌ల పెంపు లేదని ఏపీఈఆర్సీ చేసిన ప్రకటన శంఖంలో పోసిన తీర్థమంతే. గడచిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి విజయం సాధించి.. చంద్రబాబు నాయుడు గద్దెనెక్కినపుడే –ఐదేళ్లపాటు జగన్ విధించిన 'పవర్ ఎమర్జెన్సీ భారం'నుంచి విముక్తి లభించినట్టేనని రాష్ట్ర ప్రజలు భావించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ.. డిస్కంల ఆదాయ అవసరాలు (ఎఆర్ఆర్), ప్రతిపాదిత టారిఫ్‌ల దాఖలు (ఎఫ్‌పీటీ)పై గత జనవరిలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేసిన సందర్భంలోనే ఏపీఈఆర్సీ ఈ విషయాన్ని వెల్లడించింది. డిస్కంల ఆర్థికలోటును భరించడానికి ప్రభుత్వం ముందుకొచ్చిన నేపథ్యంలో ఏదాది వరకు చార్జీల పెంపు ఉండదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ ఠాకూర్ రాంసింగ్ అప్పుడే స్పష్టం చేశారు. ఆమేరకే.. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సప్లై టారిఫ్ ఆర్డర్‌ను ఏపీఈఆర్సీ ఖరారు చేసినట్టు తెలుస్తోంది.

## జగన్ ఇచ్చిన షాకులకు ఇక చెక్!

జగన్ అసమర్ధ, స్వార్థపూరిత విధానాల అమలు ఫలితంగా ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలు షాకులమీద షాకులు తింటూనే వచ్చారు. జగన్ పాపాల ఫలితం ఐదేళ్లపాటు ప్రజలను వెంటాడింది. అస్మదీయులకు లబ్ధి చేకూర్చేలా జగన్ సాగించిన విధ్వంస పాలనతూ విద్యుత్ రంగం నిర్వీర్యమవ్వడమే కాదు, రాష్ట్ర ప్రజలు భరించలేని యాతన అనుభవించారు. గత ప్రభుత్వ పాలనా సమయంలో చివరి రెండేళ్లలో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసిన ఫలితం ఎఫ్‌పీపీసీఏ పేరిట రూ.15,485 కోట్ల భారం ఏపీఈఆర్సీకి డిస్కంలు అందజేసిన గణాంకాలే ఇందుకు సాక్ష్యం.

జగన్ అధికారం చేపట్టిన తొలినాళ్లలో పాలనానుభవ లేమితో వేసిన 'తప్పటడుగు'.. విద్యుత్ సంస్థల రుణభారానికి కారణమైంది. ప్రజలపై ఏటా ఇంధన సర్దుబాటు ఛార్జీల భారం (ఎఫ్పీపీసీఏ) విధిస్తూనే వచ్చారు. జగన్ ఐదేళ్ల దద్దమ్మ పాలనలో ప్రజలకు జరిగిన కీడు ఎంతో.. అతని అస్మదీయ సంస్థలకు జరిగిన మేలు అంతకు పదిరెట్లు. ఆస్మదీయుల బాగుకోసమే మనసుపెట్టి పనిచేసిన జగన్.. విద్యుత్ రంగం భ్రష్టుపట్టడానికి కారణమయ్యాడన్నది నిపుణులు చెప్పే మాట. నిబంధనలను కాలరాసి, వాస్తవాలను వక్రీకరించి.. అస్మదీయుల సంస్థలనుంచి అధిక ధరకు విద్యుత్ కొనడం జగన్ చేసిన మొదటి పాపమైతే.. రాజకీయ కక్ష సాధింపులతో అంతకుముందున్న పీపీఏలను రద్దు చేయడం మరో పాపం. ఫలితంగా చివరి రెండేళ్లలో రూ.15,485 కోట్ల ఎఫ్‌పీపీసీఏ భారం ప్రజలపై పడిందన్నది ఎవ్వరూ కాదనలేని వాస్తవం. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి అందజేసిన నివేదికల్లో డిస్కంలు ప్రస్తావించిన గణాంకాలే అందుకు రుజువు.

## సీవోఎస్ పెరగడానికి కారణాలివీ..

2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ)పై సమీక్ష పేరిట ప్రభుత్వం పెద్ద హడావుడి చేసింది. ఉత్పత్తి సంస్థలనుంచి తీసుకోవాల్సిన విద్యుత్‌కు బదులుగా మార్కెట్‌నుంచి కొనుగోలు చేసింది. దీంతో ఇబ్బంది పడిన ఉత్పత్తి సంస్థలు న్యాయపోరాటం సాగించాయి. తీసుకోని విద్యుత్‌కు కూడా పీపీఏ ధర ప్రకారం బిల్లులు చెల్లించాలని కోర్టు డిస్కంలను ఆదేశించింది. జగన్ సర్కారు చేతకాని విధానాల ఫలితంగా.. ఆయా సంస్థలకు 2023–24లో రూ.9,500 కోట్లు వడ్డీతో కలిపి డిస్కంలు చెల్లించక తప్పలేదు. హిందుజా సంస్థ నుంచీ విద్యుత్ తీసుకోకపోయినప్పటికీ.. రూ.1,234 కోట్లు సొంత జేబునుంచి ఇచ్చినట్లుగా జగన్ సర్కారు చెల్లించేసింది. అదే సమయంలో అస్మదీయ సంస్థలకు ఆర్థిక ప్రయోజనం కలిగించేలా మెటీరియల్‌ను అధిక ధరకు అడ్డగోలుగా కొన్నారు. అనవసరమైనచోట్ల సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టారు. అవసరంలేని చోట్ల విద్యుత్ టవర్ల నిర్మాణాన్ని సాగించారు. బహిరంగ మార్కెట్లో రూ.75వేలకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ లభించిన సందర్భంలో.. రూ.2.25 లక్షలకు అంచనాల ప్రతిపాదనలతో కొనుగోళ్లు సాగించారు. నిజానికి –కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి డిస్కంల స్టోర్స్‌ల్లో సుమారు రూ.3 వేల కోట్ల ఉపకరణాలు పడిఉన్నాయంటే.. జగన్ జమానాలో సాగించిన విద్యుత్ దందా ఏతీరున ఉందో అంచనా వేసుకోవచ్చు. చిత్రమేంటంటే –నిరుపయోగంగా పడివున్న ఉపకరణాల్లో 'షిరిడిసాయి ఎలక్ట్రికల్స్' నుంచి కొనుగోలు చేసినవే ఎక్కువ ఉండటం గమనార్హం. ఆస్మదీయ సంస్థలకు జగన్ సర్కారు ఏస్థాయిలో దోచిపెట్టిందో అంచనా వేసుకోవచ్చు.

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పాడని, వైఎస్సార్ జిల్లాలో అవసరం లేకున్నా ఒక్కోటి రూ.2.5 కోట్ల ఖర్చుతో 68 కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించారు. ఇదేతీరులో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరిస్థాయిలో వారు ఒత్తిడితెచ్చి వందల సంఖ్యలో సబ్ స్టేషన్లను మంజూరు చేయించుకున్న దుర్మార్గం జగన్ జమానాలోనే సాగింది.

## కొన్నది తక్కువ.. ధర ఎక్కువ

ఏటా డిస్కంలు ఏపీఈఆర్సీకి దాఖలుచేసే వార్షికాదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)లో.. రాష్ట్రంలో ఏడాదికి ఎంత విద్యుత్ అవసరం? మార్కెట్ నుంచి ఎంతకొనాలి? అనే వివరాలను ప్రస్తావిస్తాయి. జగన్ జమానాలోని చివరి రెండేళ్లలో డిస్కంలు విద్యుత్ కొనుగోలుకు ఏపీఈఆర్సీ అనుమతించిన దానికంటే రూ.19,884 కోట్లు అదనంగా ఖర్చు చేశాయి. ఈ రెండేళ్లకు సంబంధించిన ఎఫ్‌పీపీసీఏ ప్రతిపాదనలను విద్యుత్ చట్టం ప్రకారం గత ప్రభుత్వ హయాంలోనే డిస్కంలు ఏపీఈఆర్సీకి సమర్పించాయి. కానీ, ఎన్నికల దృష్ట్యా వసూలుకు ఉత్తర్వులు ఇవ్వకుండా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఈఆర్సీ అనుమతిచ్చింది. తాను చేసిన పాపాన్ని కూటమికి అంటగట్టి.. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే విద్యుత్ ఛార్జీల భారాన్ని నెత్తినమోపి ప్రజల నడ్డి విరిచారంటూ వైసీపీ యాగీ చేయడం.. దౌర్భాగ్య దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట.

### యూనిట్ విద్యుత్ సరఫరాకు (కాస్ట్ ఆఫ్ సర్వీస్- సీవోఎస్) ఖర్చు

| సంవత్సరం | యూనిట్ ధర(రూ.లో) |
|---|---|
| 2020-21 | 7.41 |
| 2021-22 | 7.20 |
| 2022-23 | 8.04 |
| 2023-24 | 8.27 |

2022–23లో స్వల్పకాలిక ఒప్పందాల ద్వారా 8,394 ఎంయూలను రూ.6,522 కోట్లతో డిస్కంలు కొన్నాయి.. యూనిట్‌కు సగటును రూ.7.77 చొప్పున ఉత్పత్తి సంస్థలకు చెల్లించాయి.

2023–24లో 11,655 ఎంయూలను రూ.8,871 కోట్లతో (యూనిట్‌కు సగటున రూ.7.61 చొప్పున) కొనుగోలు చేశాయి.

*విద్యుత్ కొనుగోలు, నిర్వహణ, సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర ఖర్చులు కలిపి ఒక యూనిట్ విద్యుత్‌ను వినియోగదారుడికి అందించడానికి ఎంత ఖర్చవుతుందో డిస్కంలు ఏటా లెక్కలు తేలుస్తాయి. గత నాలుగేళ్లలో సీవోఎస్ యూనిట్‌కు 86 పైసలు పెరగ్గా, అధిక ధరకు కొనడమే ఇందుకు కారణమని నిర్ధారించాయి.*

### గత రెండేళ్లలో ఏపీఈఆర్సీ అనుమతించిన, వాస్తవ విద్యుత్ కొనుగోలు వివరాలు (ఎంయూల్లో)

| ఆర్థిక సంవత్సరం | ఏపీఈఆర్సీ అనుమతి | వాస్తవ కొనుగోలు | వ్యత్యాసం |
|---|---|---|---|
| 2022-23 | 72,928 | 72,075 | (-)853 |
| 2023-24 | 75,220 | 79,758 | 4,538 |

### గత రెండేళ్లలో డిస్కంలు విద్యుత్ కొనుగోలుకు చేసిన ఖర్చు (రూ.కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | ఏపీఈఆర్సీ అనుమతి | వాస్తవ ఖర్చు | అదనపు ఖర్చు |
|---|---|---|---|
| 2022-23 | 35,173 | 42,887 | 7,714 |
| 2023-24 | 37,297 | 49.467 | 12,170 |

## వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే..

# జాతికి అంకితం పేరిట జగన్ డ్రామాలు

- **అబద్ధాలు, అభూత కల్పనల్లో ఘనుడు జగన్**
- **మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**
- **ప్రాజక్టు పూర్తికి రూ.4 వేల కోట్లు, 2 ఏళ్ల సమయం కావాలి**

అమరావతి (చైతన్యరథం): అబద్ధాలు చెప్పడం, అభూత కల్పనలు చేయడం, పూర్తికాని ప్రాజెక్టులను ప్రారంభించడంలో జగన్ అంతర్జాతీయ ఖ్యాతి గడించారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఏడు వింతలు మాత్రమే తెలిసిన ప్రజలు.. ఎనిమిదో వింతను జగన్ రూపంలో చూస్తున్నారని చురకలు అంటించారు. గురువారం సెక్రటేరియట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ తీరు తెన్నులు వివరించారు. ఈ ప్రాజెక్టుపై జరిగిన సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలను, తీసుకున్న నిర్ణయాలను మంత్రి నిమ్మల విశదీకరించారు.

వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని తెలిపారు. 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 25 లక్షల మందికి తాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంధం చేసి పటిష్టమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజక్టును జగన్ రెడ్డి జాతికి అంకితం చేశారని మంత్రి నిమ్మల గుర్తుచేశారు.

శ్రీ శైలం వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులు, ఫీడర్ కెనాల్ పనులు, నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేస్తున్నామంటూ డ్రామాలు ఆడారన్నారు. సొరంగం-1లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర, సొరంగం-2 లో 2.00 లక్షల




క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుంద న్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా చేయాల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్‌లో ఉంటే.. జగన్ మాత్రం వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా వైసీపీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేశారన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే వెచ్చించారని మంత్రి నిమ్మల తెలిపారు.

## ప్రజా తీర్పుని గౌరవించి..

# జగన్ అసెంబ్లీకి రావాలి




- **ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మిర్చి యార్డు వద్దకు**
- **ప్రజల్లో ఆందోళనలు సృష్టించే కుట్రతోనే రాద్ధాంతం**
- **భద్రత పేరుతో జగన్ డ్రామాలు సిగ్గుచేటు**
- **తీరు మార్చుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హితవు**

మచిలీపట్నం (చైతన్యరథం): ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గుంటూరు మిర్చి యార్డు వద్దకు వెళ్లడమే అక్రమమని అధికారులు చెబుతుంటే.. అక్కడ తనకు సెక్యూరిటీ కల్పించలేదని జగన్ రెడ్డి వాదించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తప్పుబట్టారు. మచిలీపట్నంలో గురువారం మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మరీ మిర్చి యార్డు వద్దకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, కోర్టులు కూడా వద్దని చెప్పినా జగన్ రెడ్డి పెడచెవిన పెట్టడంలో ఆంతర్యం ఏమిటి? ప్రజల మధ్య భయాందోళన లు సృష్టించాలి, ఎన్నికల సమయంలో రాద్ధాంతం చేయాలనే కుట్రతోనే జగన్ మిర్చి యార్డుకు వెళ్లారు. మరోవైపు దళితుడిని కిడ్నాప్ చేసిన కేసులో అరెస్టయిన వ్యక్తిని జైలుకు వెళ్లి మరీ పరామర్శించడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి. అలాంటి రౌడీలను అమాయకులంటూ జగన్ రెడ్డి కితాబిస్తున్నారు. వల్లభనేని వంశీ ఎలాంటి వాడో గన్నవరం నియోజకవర్గంలో ఎవర్ని అడిగినా చెబుతారు. కేసు విచారిస్తున్న అధికారుల్ని బెదిరించడం జగన్ రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం. ఇప్పటికైనా జగన్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం అసెంబ్లీకి రాకుండా పారిపోయి, జైళ్ల చుట్టూ తిరుగుతున్నాడు. అరాచక శక్తుల్ని పరామర్శిస్తున్నాడు. జగన్ రెడ్డి ముందు ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలని మంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.

## ఈఎస్ఐ వైద్యులు, సిబ్బంది..

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- **రాజమండ్రి ఈఎస్ఐ డాక్టర్లు, సిబ్బంది సస్పెన్షన్ సబబే**
- **ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఈఎస్ఐ డిస్పెన్సరీ పెట్టే యోచన**
- **ఏడాది కాలంలో ఐపీ హెూల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది లక్ష్యం**
- **మీడియాతో మంత్రి వాసంశెట్టి సుభాష్**




అమరావతి (చైతన్యరథం): కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతోనే ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను ఏర్పాటు చేశారని, ఆ లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బందిని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది.. విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని స్వయంగా గమనించిన తరువాతే ఐదుగురు వైద్యులను, నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేశామని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి వాసంశెట్టి మాట్లాడుతూ రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వల్ల ఆ ఆసుపత్రిలో ఓ.పి. గరిష్ఠంగా 50 కూడా లేదని, అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓ.పి. 170 కి పెరిగిందని ఆయన తెలిపారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి వైద్యులు విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఆ ఆసుపత్రిలో చాలా మంచి వైద్య సేవలు అందుతున్నాయని, అక్కడ ఓ.పి. దాదాపు 350 దాకా ఉందన్నారు.

గత ప్రభుత్వం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాకినాడ ఇ.ఎస్.ఇ. ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు, సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని, ప్రస్తుతం ఉన్న 78 డిస్పెన్సరీలకు అదనంగా మరో 18 డిస్పెన్సరీలను తమ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ పెట్టే యోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఏడాది కాలంలో ఐ.పి. (×అంబతీవస ౢావతీంశీఅం) హెూల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కేవలం తొమ్మిది మాసాల కాలవ్యవధిలోనే అమరావతిలో 500 పడకల ఇ.ఎస్.ఐ. సెకండరీ కేర్ ఆసుపత్రితో పాటు ఇ.ఎస్.ఐ. మెడికల్ కళాశాలను, 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇ.ఎస్.ఐ.సి. డైరెక్టర్ జనరల్‌కు పంపించిందన్నారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకల సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు. తద్వారా 97 రెగ్యులర్ పోస్టులు, 94 అవుట్సోర్సింగ్ పోస్టులు మంజూరు చేశామన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వాసంశెట్టి తెలిపారు. ఇ.ఎస్.ఐ. సంచాలకులు ఆంజనేయులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఫించన్ల వెరిఫికేషన్

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగుల ఫించన్ల వెరిఫికేషన్ ఎంతో పారదర్శకంగా జరుగు తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంప వర్మెంట్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు ఎనిమిది లక్షల మంది దివ్యాంగులకు సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఇప్పటి వరకూ 1.20 లక్షల ఫించన్ల వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలిపారు. గతంలోని నియమ నిబంధనల ప్రకారమే ఈ ఫించన్ల వెరిఫికేషన్ జరుగుతోందన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ ఎటువంటి అన్యాయం జరుగబోదన్నారు.




ఒక జోన్ లోని వైద్యులు మరో జోన్ లో ఈ వెరిఫికేషన్‌ను ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎంఎస్ఎంఈల సర్వే కూడా ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటి వరకూ 50 శాతం మేర సర్వే పూర్తయిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించిన తది గడువు మార్చి 15 కల్లా ఈ సర్వే పూర్తవుతుందని మంత్రి శీనివాస్ తెలిపారు.

# రైతన్నలకు ఐదేళ్లలో ఏం చేశావు?

- అధికారం పోయాక వారిపై ప్రేమ పుట్టిందా?
- టీడీపీ, వైసీపీ పాలనలో మిర్చి ధరలపై చర్చకు సిద్ధమా?
- రైతుల వేషంలో మిర్చి యార్డుకు పేటీఎం వైసీపీ మూకలు
- భువనమ్మను అవమానించిన అరాచకవాదికి పరామర్శలా?
- వంశీపై చర్యలు తీసుకుంటే శాశ్వతంగా జైలు జీవితమే
- అవినీతిపై విచారణ సాగుతోంది.. 90 శాతం మంది జైలుకే
- నిజంగా ప్రజాపక్షపాతి అయితే అసెంబ్లీకి రావాలి
- జగన్‌రెడ్డికి బీసీ సంక్షేమ మంత్రి సవిత కౌంటర్



మంగళగిరి(చైతన్యరథం): ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి జగన్‌రెడ్డి మిర్చి యార్డుకు వెళ్లడం, అక్కడ ప్రభుత్వంపై విషం చిమ్మడాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఖండించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడారు. "పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డికి అధికారం కోల్పోయాక మహిళలు, రైతుల మీద ప్రేమ పుట్టింది. రైతన్నల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా రైతులంటూ దగా చేశాడు. ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలను మేము ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోవడం చూసి జీర్ణిం చుకోలేక ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్ముతున్నాడు. ఎన్నికల కోడ్ ఉన్నా బేఖాతర్ చేశాడు. వైసీపీ చీటీని జగన్‌రెడ్డే చింపేశాడని ప్రజలకు అర్థమై 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు" అని హితవుపలికారు.

### రైతులపై జగన్ రెడ్డి కపట ప్రేమ

మిర్చి రైతులకు అండగా ఉంటానని పెద్ద డ్రామాకు తెరలేపారు. మహానుభావా నువ్వు మిర్చి యార్డుకు వస్తే ఇంకా నష్టం చేకూరుతుందని రైతులు గగ్గోలు పెట్టారు. వైసీపీ మూకలను రైతన్నల వేషాలు వేయించి యార్డులోకి పంపించారు. 2014-19, 2019-24, నేడు ఉన్న మిర్చి ధరలపై చర్చకు జగన్‌రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు.

2017లో క్వింటా మిర్చి ధర రూ.7 వేలు పలికినప్పుడు రైతులు నష్టపోకూడదని రూ. 1,500 బోనస్ ఇచ్చి వారిని చంద్రన్న ఆదుకుని రైతుల పక్షపాతిగా నిలిచారు. నాటి నుంచి నేటి వరకు రైతన్నల సంతోషం కోసం చంద్రబాబు, లోకేష్ అహర్నిశలు శ్రమి స్తున్నారు. అందులో భాగంగానే జగన్‌రెడ్డి పెట్టిన రూ.1,680 కోట్ల ధాన్యం బకాయిలను ఈ మంచి ప్రభుత్వం విడుదల చేసింది. నాణ్యమైన ఎరువులు, మందులు, డ్రిప్ ఇరిగేష న్, పనిముట్లను ప్రభుత్వం అందిస్తుంది. గత ఐదేళ్లలో రైతన్నలకు జగన్‌రెడ్డి ఏం చేశా డు? అని ప్రశ్నించారు.

### ఇక్కడ అల్లర్లు సృష్టించి బెంగళూరులో పబ్జీ

కడపకు వెళితే ఎంతోమంది కాంట్రాక్టర్లు అర్జీలు ఇస్తున్నారు. తాగునీరు సమస్య పెరిగిపోయింది. బీసీ బిడ్డలు చదువుకునే హాస్టళ్లను కూడా జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశాడు. ముఖ్యంగా సాగు, తాగునీరు లేక రాయలసీమ ప్రజలు ఇబ్బందులుపడ్డారు.

2019 ఎన్నికలకు ముందు కొత్త ప్రాజెక్టులు కడతాను, రిజర్వాయర్లు పూర్తి చేస్తాను, కాలువలు వెడల్పు చేసి ప్రతీ ఎకరాకు నీరు ఇస్తానని హామీ ఇచ్చి గాలికి వదిలేశాడు. అన్నమయ్య డ్యాం మెయింటెనెన్స్ చేయలేని వ్యక్తి జగన్‌రెడ్డి. నిజంగా రైతులకు మంచి చేసి ఉంటే ఎందుకు పరదాలు కట్టుకుని తిరగాల్సిన అవసరం ఉంది. నేడు ప్రజలంటే ప్రాణం అన్నట్లు రోడ్డుపై తిరుగుతున్నావు. రెండురోజులు విజయవాడలో ఉండి అల్లర్లు రేపి 4 రోజులు బెంగళూరుకు వెళ్లి పబ్జీ ఆడుకుంటావు. నిన్ను చూసి వైసీపీ నాయకులు ఆందోళనలో పడిపోయారు. పార్టీ ఉనికిని కాపాడేందుకు ఈ అబద్ధాలు.

నేడు రాజారెడ్డి రాజ్యాంగం పోయి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది. అందుకే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ వంశీని అరెస్ట్ చేసింది. పోలీసులు ఎక్కడున్నా వదిలిపెట్టను, బట్టలూడదీస్తానని జగన్‌రెడ్డి వాడిన భాష సరైనది కాదు. పిచ్చి బాగా ముదిరితే లండన్ వెళ్లి మందుల డోస్ పెంచుకోవాలని సూచించారు.

### నీచుడికి మరో నీచుడి పరామర్శ

ఎంతోమందికి విద్య, వైద్య దానం చేస్తూ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలందిస్తున్న భువన మ్మపై అసెంబ్లీ సాక్షిగా వంశీ అసభ్యకరంగా మాట్లాడాడు. జగన్‌రెడ్డి పైశాచికానందం పొందాడు. ఆయనను పరామర్శించేందుకు వెళ్లడం సిగ్గు చేటు. మహిళల పట్ల జగన్‌రె డ్డికి గౌరవమే లేదు. సొంత చెల్లిని, తల్లిని గెంటేసిన నీచుడు. సెక్షన్‌లు కూడా ఆయనే చెప్పి తనపై, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, జేసీ ప్రభాకర్‌రెడ్డి, రఘురామకృష్ణంరాజు, కొల్లు రవింద్రపై ఇలా అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతిఒక్కరిపై అక్రమ కేసులు బనాయించి వేధించారు. చివరకు భవిష్యత్ తరాలకు దార్శనికతను పరిచయం చేసిన చంద్రబాబుపైనా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం మేము పోరాటం చేశాం. అసెంబ్లీ సాక్షిగా ప్రజల తరఫున గలం విప్పాం. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చకు రావాలి. మీకు మైకు ఇచ్చే బాధ్యత మాది. తప్పకుండా మాట్లాడేందుకు సమయం కేటా యిస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన అన్ని అక్రమాలు, దౌర్జన్యాలు, కుంభకోణాలపై చర్చించుకుందామని సవాల్ చేశారు.

### పోలీసులను బెదిరించడం సరికాదు

మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ జైల్లో ఉన్న అరాచక వాది వల్లభనేని వంశీని పరామర్శించి పోలీసులను బెదిరించే విధంగా జగన్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. ఐదేళ్లు గన్నవరం నియోజకవర్గంలో ఎన్నెన్ని అరాచకాలు, అక్రమాలు, దౌర్జ న్యాలు వల్లభనేని వంశీ చేశాడు. మహిళలు, దళితులు, బీసీలను ఊచకోత కోసిన వంశీ గురించి జగన్‌రెడ్డి బాధపడుతున్నాడు.

చరిత్రలో ఎన్నడూ దేశంలో ఒక రాజకీయ పార్టీ కార్యాలయంపై మరో రాజకీయ పార్టీ దాడులు చేయలేదు. జగన్‌రెడ్డి ఆదేశాలతో దేవాలయం వంటి టీడీపీ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసినందుకు పూర్తి ఆధారాలతో వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాంటి వ్యక్తికి వత్తాసు పలుకుతూ పోలీసును బెదిరించడం కరెక్ట్ కాదని హితవు పలికా రు. జగన్‌రెడ్డి వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నా. వంశీపై ఉన్న అన్ని అవినీతి, అక్రమ, దౌర్జన్యాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే శాశ్వతంగా జైల్లోనే ఉంటాడు. వైసీపీ హయాంలో జరిగిన అన్ని అక్రమాలు, అవినీతిపై విచారణ జరుగుతోంది.. వైసీపీలో ఉన్న 90 శాతం మంది నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు.

# గ్రూపు-2 మెయిన్స్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- 175 కేంద్రాల్లో 92,250 మంది అభ్యర్థులు
- 23న ఉదయం 10 నుంచి 12.30 పేపర్-1
- మధ్యాహ్నం 3 నుంచి 5.30 పేపర్-2
- 100 మీటర్ల పరిధిలో 144 నిషేధాజ్ఞలు
- వదంతులు వ్యాపింపజేస్తే కఠిన చర్యలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



అమరావతి(చైతన్యరథం): ఫిబ్రవరి:ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న ఎపిపిఎస్సి గ్రూపు-2 మెయిన్ వ్రాత పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై గురువారం రాష్ట్ర సచి వాలయంలో ఏపీపీఎస్సీ చైర్మన్ ఎ.అనురాధతో కలిసి ఆయన అధికారులతో సమీక్షిం చారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తుతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. 13 పాత జిల్లా కేంద్రాల్లోని 175 కేంద్రా ల్లో ఈ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే మార్గదర్శకాలను జిల్లాలకు పంపడం జరిగిందని వాటిని పూర్తిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు 92,250 మం ది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల నిర్వహణకు సంబం ధించి సోషల్ మీడియాలో ఎక్కడైనా ఎవరైనా వదంతులు లేదా నకిలీ వార్తలు ప్రసారం చేసినా లేదా సర్క్యులేట్ చేసినా వెంటనే విచారణ చేసి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఎవరైనా నకిలీ వార్తలు ప్రసారం లేదా వదంతులు సృష్టించినా అభ్యర్థుల తల్లిదండ్రులు ఏ విధమైన ఆందోళన చెందవద్దని సూచించారు. పరీక్షలు సజావుగా సక్రమంగా జరిగేందుకు వీలుగా ఇప్పటికే అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తిం చిన ప్రాంతాల్లో మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### పుకార్లు నమ్మవద్దు.. 23నే పరీక్ష

ఏపీపీఎస్సీ చైర్మన్ ఎ.అనురాధ గ్రూపు-2 మెయిన్ పరీక్షల ఏర్పాట్ల గురించి మాట్లా డుతూ పాత 13 జిల్లా కేంద్రాల్లోని 175 కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. 23న ఉదయం 10 గటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ పేపర్-1 రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9.30 లోపు ఆయా కేంద్రాలకు చేరుకోవాలని, 9.45 గంటలకు గేట్లను మూసివేయాలని సూచించారు. ఆలస్యంగా వచ్చిన వారిని లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకూ పేపర్-2 పరీక్షకు అరగంట ముందే 2.30 లోగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 2.45 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసి తర్వాత వచ్చిన వారిని లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలతో కూడిన బుక్‌లెట్‌ను అన్ని పరీక్షా కేంద్రా లకు పంపడం జరిగిందని వివరించారు. లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తప్పక పాటించి పరీక్షలు సజావుగా జరిగేలే చూడాలని చెప్పారు. గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో పరీక్షలు వాయిదా పడ తాయని దుష్ప్రచారం జరుగుతోందని, అటువంటి వదంతులను అభ్యర్థులు నమ్మవద్దని సూచించా రు. ఎట్టి పరిస్థితుల్లో 23వ తేదీనే పరీక్షలను సజావుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేని విధంగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలకు సూ చించారు. కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధిం చాలని చెప్పారు. అదేవిధంగా కేంద్రాల సమీపంలో పరీక్షల సమయంలో జిరాక్స్, నెట్ కేంద్రాలను మూసి ఉంచాలని చెప్పారు. పరీక్ష హాలులోకి మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచీలు తదతర పరికరాలను అనుతించరాదని తెలిపారు. అవసరమైన మేర కు సీసీటీవీ కవరేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ పరిపాల న శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎక్కడైనా సోషల్ మీడియా లేదా ఇతర ప్రచార మాధ్యమాల్లో నకిలీ వార్తలు ప్రసారం చేస్తే వెంటనే స్పందించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించా రు. అలాంటి బోగస్ వార్తలపై వెంటనే స్పందించి కౌంటర్ చేయడంతో పాటు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, ఆశాఖ కమిషనర్ కృతికా శుక్లా, సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఏపీపీఎస్సీ కార్యదర్శి ఐఎన్ మూర్తి తదితరు లు పాల్గొనగా వర్చువల్‌గా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలు, ఇతర విభాగాల అధికా రులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఆలపాటి గెలుపుతో పెద్దల సభకు గౌరవం

- మండలికి పంపించే బాధ్యత తీసుకుందాం
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూటమిదే
- హైకోర్టును తరలించేందుకు జగన్ కుట్రలు
- గాడితప్పిన రాష్ట్రాన్ని బాగు చేసుకుంటున్నాం
- భవిష్యత్ తరాలకు బందరు కోర్టు చరిత్ర
- అభివృద్ధిలో న్యాయవాదులు భాగమవ్వాలి
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం



మచిలీపట్నం(చైతన్యరథం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27న జరగనున్న సందర్భంగా కూటమి అభ్యర్ధి ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రతినిధులతో గురువారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావే శం నిర్వహించారు. విద్యావేత్త, రాజకీయ నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్. గత ఎన్నికల్లో తెనాలి అసెంబ్లీ నియో జకవర్గాన్ని జనసేనకు కేటాయించినా నాదెండ్ల మనోహర్ గెలుపు కోసం అలుపెరుగక శ్రమించారని గుర్తుచేశారు. నాటి త్యాగానికి ప్రతిఫలంగానే నేడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ప్రకటించారు. సౌమ్యుడు, విద్యావేత్తను గెలిపించుకుని పెద్దల సభ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేద్దామని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో అవస్థల పాలైన రాష్ట్రాన్ని క్రమంగా కాపాడుకుంటూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో ముందుకు నడుస్తున్నాం. ప్రజల ఆస్తులను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి దుర్మార్గాలపై పోరాటాలు చేసిన ఘనత న్యాయవాదు లదేనని ప్రశంసించారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం. హైకోర్టును కర్నూలు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తే అమరావతిలో నిలిపి కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు..ఆదాయం లేదు..ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేవు. భవిష్యత్ మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారు. స్కూళ్లు ప్రారంభమయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయుల నియామకాన్ని పూర్తి చేయాలనే సంకల్పం తో ఉన్నాం. రాష్ట్ర ఆదాయం పెంచడం కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నాం. గత ఐదేళ్లలో రాష్ట్రం నుంచి తరలిపోయిన వారు కూడా తిరిగి వస్తున్నారు. భారీ మెజార్టీ తో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామాల్లో ఉపాధి హామీ, రోడ్ల నిర్మాణం, పోలవరం, అమరావతి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నాం. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నాం. త్వరలోనే లా నేస్తం, తల్లికి వందనం పథకాన్ని స్కూళ్లు ప్రారంభమైన వెంటనే అమలు చేస్తాం. రైతు భరోసాను కూడా అందిం చబోతున్నామని స్పష్టం చేశారు.

## బందరు చరిత్రను తెలియజెబుదాం

వారంలో ఒకరోజు స్కూల్ పిల్లలు బందరు జిల్లా కోర్టును పరిశీలించేందుకు అవకా శం కల్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. చిన్నతనంలో తనకు జిల్లా కోర్టుతో ఉన్న బంధాన్ని నెమరువేసుకున్నారు. ఇక్కడి నుంచి జారీ చేసిన జడ్జిమెంట్ కాపీని విద్యా ర్థులకు చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు.

1882 నుంచి జడ్జిమెంట్ కాపీలను ఇక్కడ భద్రపరచడం సంతోషకరమని తెలిపారు. వాటిని భవిష్యత్ తరాలకు చూపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బందరు అభివృద్ధిలో న్యాయవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గెలుపు ఎప్పుడో ఖరారు అయిందని, మెజార్టీపైనే ప్రస్తుతం దృష్టి సారిస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో టీడీపీ నేతలు కొనకళ్ల జగన్నాథరావు, గోపీచంద్, శావల దేవదత్, బాబాప్రసాద్, గోపు సత్యన్నారాయణ, మధువాడ రాము పాల్గొన్నారు.

## గాయపడిన గురుకుల విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా



ఒంగోలు (చైతన్యరథం): వేడిపాలు ఒంటిమీద మడటంతో గాయపడి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల విద్యార్థిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గురువారం నాడు పరామర్శించారు. టంగుటూరు మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 5 తరగతి విద్యార్ధి మధుమోహన్ వేడిపాలు మీద పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి అధికారులతో మాట్లాడి విద్యార్థిని ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని మంత్రి డోలా పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని, సీఎంఆర్.ఎఫ్ నిధులతో విద్యార్థికి మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి తెలిపారు. అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ ఘటనలో సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని మంత్రి డోలా హెచ్చరించారు.

## జగన్‌కు భద్రత తగ్గించలేదు

- వైసీపీ నేతలు గవర్నర్‌ను కలవటంలో ఆంతర్యమేమిటి?
- మిర్చి ధరపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు
- మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డికి భద్రత ఏ మాత్రం తగ్గించలేదని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. జగన్‌కు ఏం భద్రత తగ్గిందని వైసీపీ నేతలు గవర్నర్‌ను కలిశారో తెలియటం లేదన్నారు. గురువారం మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గుంటూరు మిర్చియార్డు సందర్శన పేరిట జగన్ రాద్ధాంతం సృష్టించారని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఎప్పుడూ లేనంత అధ్వాన్నంగా జగన్ పాలన సాగించారని విమర్శించారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లు కట్టిన రోజులు, ఆయన ఇంటిపై దాడికి ఎమ్మెల్యేని పంపిన రోజులు గుర్తుకు రాలేదా? మిర్చికి 7వేల రూపాయల కనీస మద్దతు ధర ఖరారు చేసిన జగన్‌కు మిర్చి రైతుల వద్దకు వెళ్ళే అర్హత ఎక్కడుంది. ప్రజలు 11సీట్లు ఇచ్చి సంవత్సరం కావొస్తున్నా జగన్ బుద్ధి మారలేదు. జగన్ ఇప్పటికైనా బుద్ధిమార్చుకోవాలి. ఇంకా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనుకోవటం తగదని మంత్రి గొట్టిపాటి దుయ్యబట్టారు.

చైతన్యరథం

# ఇటలీలో జాబ్స్ పేరుతో రూ.7 కోట్లకు టోకరా

- ప్రజావినతుల కార్యక్రమంలో యువకుల ఫిర్యాదు
- చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భూకబ్జాపైనా బాధితుల వినతి
- ట్రాన్స్‌ఫార్మర్ వేసేందుకు ఏఈ కనకరాజు లంచం
- ప్రశ్నిస్తే వైసీపీ నేతలతో పొలాలకు కరెంట్ కట్
- అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత, సుజయకృష్ణ



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భూ కబ్జాలు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి అర్జీదారులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్మన్ సుజయ కృష్ణ రంగారావు వినతులు స్వీకరించారు. భూ సమస్యలపై సంబంధించిన అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన యువకులు తమ సమస్యను వివరిస్తూ కొచ్చెర్ల ధర్మారెడ్డి అనే వ్యక్తి చెందిన రెడ్డెం ఇటలీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 350మంది దగ్గర సుమారు రూ.7కోట్లు వసూలు చేసి మోసం చేశారని ఫిర్యాదు చేశారు. ధర్మారెడ్డిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అధికారులతో కుమ్మక్కై 22ఏలో ఉన్న భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తిరుపతి రూరల్ మండలం దామినేడు గ్రామానికిచెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి చెవిరెడ్డి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– వ్యవసాయ పంపుసెట్లకు ట్రాన్స్‌ఫార్మర్ వేసేందుకు రైతుల దగ్గర లంచం తీసు కున్న ఏఈ డెక్కా కనకరాజును ప్రశ్నించినందుకు వైసీపీ నాయకుల ప్రోద్భలంతో మా పొలాలకు కరెంట్ లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనకాపల్లి జిల్లా మునగపాక మండలం మెలుపాక గ్రామానికి చెందిన యెల్లేడి వీర వెంకట సత్య మాధవ రావు ఫిర్యాదు చేశారు. ఏఈ కనకరాజుపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– గత టీడీపీ హయాంలో ఇచ్చిన టిడ్కో ఇంటికి మున్సిపల్ అధికారులు, బ్యాంక్ అధికారులు లోన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు, అడవి తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన రమణబాయి (72) ఆవేదన వ్యక్తం చేసింది. వయసు అయిపోయింది..లోన్ ఇవ్వడం కుదరదని మొత్తం రూ.3 లక్షలు ఒకేసారి కట్టకుంటే సామగ్రి బయట వేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు.

– తన భర్త (అప్పారావు లేట్)కు రావాల్సిన ఆస్తిని తన మరిది, అత్త కలిసి తనకు రాకుండా అడ్డుపడుతున్నారని పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన పప్పుల అనుషా ఫిర్యాదు చేసింది. దీని వల్ల పిల్లల చదివించడం కష్టంగా మారిందని తెలిపారు. ఆస్తిలో తన భర్తకు రావాల్సిన వాటాను తనకు వచ్చే విధంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తన పొలాన్ని రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పాములపాడు గ్రామానికి చెందిన దొడ్డా బుల్లోడు ఫిర్యాదుచేశారు. సంబంధింత అధికారులతో మాట్లాడి తన పొలం ఆన్‌లైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

– తన భార్య పేరు మీద ఉన్న 5 ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారని ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చల్లార సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. కబ్జా నుంచి తన భూమిని విడిపించాలని కోరారు.

– గన్నవరం గ్రామానికి చెందిన రెడ్డెం పద్మ తన భూమిని కబ్జా చేసి వేరే వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన కుంచా నాగేశ్వర రావు ఫిర్యాదు చేశాడు. వారిపై చర్యలు తీసుకొని తన పొలం తనకు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు.

– కేవలం కమ్మ సామాజికవర్గానికి చెందిన వారమని పింఛన్ తీసుకోవడానికి అన్ని అర్హతలు ఉన్నా పింఛన్ రాకుండా కొంతమంది వైసీపీ నేతలు అడ్డుకున్నారని పల్లాడు జిల్లా కారంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందిన దివ్యాంగు రాలు గుదె ఇందుశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. దివ్యాంగురాలినైన తనకు పింఛన్ ఇప్పించాలని కోరారు.

– 2014–19లో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా ఇంటి నుంచి చెత్త సేకరణ చేయడానికి ఉద్యోగం ఇవ్వగా 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్త అన్న కారణంతో ఉద్యోగం నుంచి తొలగించారని అనకాపల్లి జిల్లా మునగపాడు మండలం యలమంచిలి గ్రామానికి చెందిన గుంట్ల రణమ ఫిర్యాదు చేశారు. ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చారు.







# విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలగండి

- అధికారులకు మంత్రి సవిత ఆదేశం
- కొండపి ఎంజేపీ విద్యార్థిపై వేడి పాలు పడిన ఘటనపై తీవ్ర ఆగ్రహం
- గురుకులం కార్యదర్శితో ఫోన్లో మాట్లాడిన మంత్రి
- గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశం

అమరావతి (చైతన్యరథం): టంగుటూరు ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో ఐదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగడానికి కిచెన్ రూమ్‌కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్ పై ఉన్న వేడి పాలతో ఉన్న గిన్నె దొర్లి మధుమోహన్‌పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్చార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుడి తల్లిదండ్రులకు సమాచారమందించారు.



## మంత్రి సవిత ఆగ్రహం

విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత...గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్‌లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుడి ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

## మంత్రి డోలాతోనూ మాట్లాడిన సవిత

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా బాలవీరాంజనేయ స్వామితోనూ మంత్రి సవిత మాట్లాడారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

చైతన్యరథం

# ఐదేళ్లు దుష్టపాలన సాగించి నేడు నీతి కబుర్లా?

- రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగించింది మీరు కాదా?
- చంద్రబాబుది ప్రజాపాలన.. రాజ్యాంగబద్ధ పాలన
- అందువల్లే జగన్ స్వేచ్ఛగా బయట తిరుగుతున్నాడు
- అరాచకవాదికి జైలులో పరామర్శ ప్రజాస్వామ్యమా?
- ఇకపై అతిక్రమిస్తే చట్టం పాదాల కింద నలగక తప్పదు
- మీ తప్పుడు పనులకు పోలీసులు సెక్యూరిటీ ఇస్తారా?
- వారిని ఇష్టమొచ్చినట్లు బెదిరిస్తూ మాట్లాడటం సరికాదు
- జగన్‌రెడ్డికి టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య కౌంటర్



మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబుది ప్రజాస్వామ్య పాలన.. జగన్‌ది అప్రజాస్వామ్య పాలన అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పరిపాలన సాగుతుంది కాబట్టే చంద్రబాబు దయతో జగన్‌రెడ్డి రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నాడు.. అయినా వైసీపీ నేతలు బుర్ర లేకుండా మాట్లాడుతున్నా రు..తప్పు చేయడానికి వెళుతూ సెక్యూరిటీ అడగటం ఏంటని మండిపడ్డారు. సెక్యూరిటీ లేదంటూ జగన్ ఆయన తాబే దారులు అంబటి, బొత్సలు మాట్లాడుతున్నారంటే గడిచిన ఐదేళ్లు సీఎంగా పనిచేసింది జగనేనా అనే అనుమానం కలుగుతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రికి జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను అడగటంతోనే వారి బుర్రల్లో గుజ్జు లేదని అర్థమైందన్నారు. గడిచిన ఐదేళ్లు అరాచకం, అప్రజాస్వామికం, రాక్షస పాలనను నడిపి ప్రజలను హింసించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు స్వేచ్ఛగా బయటతిరగడమే కాకుండా ఆ స్వేచ్ఛకు భంగం కలిగి స్తున్నారని తెలిపారు. నాడు చంద్రబాబు విశాఖ వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేసి ఆయన ఇంటి గేట్లకు తాడు కట్టిన అప్రజాస్వామిక పాలన జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబును తిరుపతి ఎయిర్‌పోర్టులో నేలమీద కూర్చోబెట్టిన దుష్ట పాలన వైసీపీ కాదా అని నిలదీశారు. జగన్ పాలన అంతా రాజ్యాంగ వ్యతిరేకమేనని ధ్వజమెత్తారు. నేడు అటువంటి దుష్టపాలన లేదని, ప్రజాపాలన నడుస్తోందని తెలిపారు.

రాజ్యాంగబద్ధమైన పాలన జరుగుతుంటే సహించలేకపోతున్నారని మండిపడ్డారు. మహిళలను అవమాన పరిచి దళితులు, రైతులను అగౌరవ పరిచిన వ్యక్తి అరెస్టు అయితే 144 సెక్షన్ ఉన్నా మాజీ ముఖ్యమంత్రిగా వేలాది మందిని తీసుకెళ్లి పరామర్శించడం దేనికి సంకేతం.. దుర్మార్గాన్ని వెనకేసుకురావడం కాదా? మిర్చి మార్కెట్ యార్డు ఎవరి చేతిలో ఉంది.. వైసీపీ నేతల చేతిలో కాదా? అయినా జగన్‌రెడ్డి మిర్చి యార్డుకు వెళ్లింది ఎందుకు? మిర్చి బస్తాలను దొంగతనం చేయించడానికా? పోయిన మిర్చి బస్తాలకు ఎవరు బాధ్యు లు? ఒక దళిత డాక్టర్ సుధాకర్ చనిపోయినప్పుడు ఎందుకని వెళ్లి పరామర్శించలేదు? జగన్‌రెడ్డి తన నియోజకవర్గంలో ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి హతమార్చిస్తే ఎందుకు పరామర్శించడానికి వెళ్లలేదు? దుర్మార్గులు, సంఘ విద్రోహక శక్తులను అరెస్ట్ చేస్తే మాత్రం వెళ్లి పరామర్శిస్తారా? మళ్లీ సెక్యూరిటీ ఇవ్వలేదంటూ మాట్లాడటం సిగ్గని పించడం లేదా? తప్పులు వైసీపీ నేతలు చేస్తూ పోలీసు అధికారుల బట్టలు ఊడదీస్తానం టూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైనది కాదు.. ఇకపై పరిధి దాటి మాట్లాడినా, చట్టాన్ని చేతిలోకి తీసుకోవాలని యత్నించినా చట్టం ఇనుప పాదాల కింద వైసీపీ నేతలు నలిగిపోక తప్పదని హెచ్చరించారు.

# మిర్చి రైతులను ముంచిన ద్రోహి జగన్‌రెడ్డి

- గుంటూరు యార్డులో అవినీతిపై జవాబు చెప్పు
- నీ డ్రామాలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- కనీస మద్దతు ధరను తగ్గించి మోసగించలేదా?
- మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు



మంగళగిరి(చైతన్యరథం): మిర్చి రైతులను నట్టేట ముంచిన రైతు ద్రోహి జగన్‌రెడ్డి అని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో మిర్చి యార్డులోని జరిగిన అవినీతి, అక్రమాలు, అరాచకాల మీద సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. దాదాపు రూ.2000కోట్లకు పైగా అవినీతి జరిగింది.. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించిన ఆయన విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. విజిలెన్స్ ప్రాథమిక విచారణలో భాగంగా రూ.350 కోట్ల అవినీతి జరిగినట్లు కూడా అధారాలు సేకరించారు. ఈ రూ.350 కోట్లు మాత్రమే కాదు..ఇంకా రూ.1500 కోట్ల అవినీతి వెలుగు చూడాల్సి ఉందనిచెప్పారు. మిర్చి యార్డులో ప్రతిఏటా రూ.20,000కోట్ల వ్యాపారం లావాదేవీలు జరుగుతాయి.దానికిగాను 1శాతం సెస్సు వ్యాపారులు చెల్లించాల్సి ఉంది.దాని ద్వారా ఏడాదికి రూ.200 కోట్లు అంటే ఐదేళ్లలో రూ.1000 కోట్లు రావాలి.. జీఎస్టీ ద్వారా మరో రూ.2000 కోట్లు రావాలి.. ఇందులో సగం మాత్రమే మిర్చి యార్డులో జమఅయింది. మిగతా మొత్తం కూడా అక్కడ ఉన్న వైసీపీ నాయకులు, అధికారులు స్వాహా చేశారు. అదేకాకుండా 400 లైసెన్సులు రెన్యూవల్ చేస్తే ఒక్కోదానికి రూ.50,000 నుంచి లక్ష వరకు వసూలు చేశారు. 160 లైసెన్సులను ఒక పేరు నుంచి మరో పేరుకు బదిలీ చేసేందుకు ఒక్కో లైసెన్స్ నుంచి రూ.10 లక్షలు వసూలు చేశారు. వైసీపీ సానుభూతిపరులు వ్యాపారులు ఎవరైతే ఉన్నారో.. వారు రూ.200కోట్ల నుంచి రూ.300కోట్లు వరకు ఎగనామం పెట్టారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారిపై చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. వాస్తవానికి 2019-20, 2020-21, 2021-22లో ధరలు ఎంత ఉన్నాయి.. ఇప్పటి ధరలు ఎంత ఉన్నాయో తెలుసుకోండి. రూ.20 వేలు ఉన్నాయని ఆయన చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్వింటా రూ.7000 కనీస మద్దతు ధరగా నిర్ధారించి మిర్చి యార్డులో బోర్డు కూడా పెట్టించారు. మరి ఆయన అంటున్న రూ.20,000 కేవలం ఒక్క ఏడాది మాత్రమే కొనుగోలు జరిగాయని అర్థమా? ఈ విధంగా జగన్‌రెడ్డి మిర్చి యార్డులో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. ముందు అక్కడ జరిగిన అవినీతి మీద మాట్లాడాల్సిన బాధ్యత ఆయనపై మీద ఉంది. ఎందుకంటే ఆ పార్టీకి చెందిన నాయకులే ప్రధానం గా ఈ అవినీతిలో పాలు పంచుకున్నారని మండిపడ్డారు.

## చంద్రబాబు బోనస్ ఇచ్చి ఆదుకున్నారు

2017లో నేను చైర్మన్‌గా ఉన్నప్పుడు రూ.6000 నుంచి రూ.8000 ధర పలుకుతున్నప్పుడు.. ఈ ధర చాలదు.. మనం మద్దతు ధర ప్రకటించాలి.. రైతాం గానికి బోనస్ ఇవ్వాలని చెప్పి అప్పటి సీఎం చంద్రబాబు రూ.129 కోట్లు విడుదల చేసి.. దాదాపుగా 56000 మంది రైతులను అదుకున్నారు. సుమారు 87వేల మెట్రిక్ టన్నుల మిర్చిని అరోజు కొనుగోలు చేశాం.అంటే ఒక్కోక్క రైతుకు రూ.30,000లబ్ధి చేకూరే విధంగా చంద్రబాబు కృషిచేశారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల కాలంలో ఏ పంటకు అయిన బోనస్ ప్రకటించావా..? నీకు అసలు ఎంఎస్‌పీనే ఎంత ప్రకటిం చాలో కూడా నీకు కనీస అవగాహన లేదు.. అంతే కాకుండా ఏ పంటపైనా నీకు అవగాహన లేదు. మిర్చి యార్డుకు వచ్చి ఉక్కిరిబిక్కిరి అయ్యావ్.. ఇంకా అరగంట అలస్యం అయితే నువ్వు రైతులను పరామర్శించడం కాదు.. రైతులు నిన్ను పరామర్శించే స్థాయికి పరిస్థితి వచ్చేదని వ్యాఖ్యానించారు.

## రాజకీయ లబ్ధికోసమే అబద్ధాలు

ఏ పంట ఎలా పండింది.. ఏ పంట ఎక్కడ పండుతుంది.. ఎంత ఖర్చు అవు తుంది.. ఎంత పెట్టుబడి పెట్టాలి..కనీస అవగాహన లేదు నీకు.. అలాంటి మిర్చి యార్డులోకి వచ్చి రైతులను పరామర్శ పేరుతో వచ్చి రైతులపై దండయాత్ర చేసినట్లు ఉంది.. రైతులను వైసీపీ గుండాలు, అక్కడికి వచ్చినటువంటి కిరాయి గుండాలు, రౌడీలు, చుట్టుపక్కలు ఉన్న సంఘ విద్రోహ శక్తులు అన్ని కూడా అక్కడికి చేరుకుని రైతులపై దాడులు చేశారు.. రైతుల మిర్చి టిక్కిలు ఎత్తుకువెళ్లారు. అక్కడ ఉన్న రైతులకు ఏ మాత్రం సహాయ పడకపోగా.. అక్కడికి వచ్చి.. అక్కడ ఉన్న వ్యాపార లావాదేవీలు, అమ్మకాలు, అక్కడకు వస్తున్న సరుకును అంతాకూడా నానా హంగామా చేశారు.రాజకీయ లబ్ధి కోసం, సీఎం చంద్రబాబు మీద, ప్రభుత్వం మీద బురద జల్లేందుకు వచ్చినట్లు ఉంది తప్పితే రైతులకు ఏ మాత్రం మేలు చేసేందుకు వచ్చినట్లు అయితే లేదు.. నిజంగా రైతులకు మేలు చేయలంటే అసెంబ్లీ వేదికగా ఉంది.. వచ్చే 24 నుంచి శాసనసభ సమావేశాలు మొదలు అవుతున్నాయి. అక్కడికి వెళ్లి రైతు సమస్యలపైన, ప్రజా సమస్యలపైన నీ వాణి వినిపించు.. నువ్వు అక్కడ గట్టిగా నిలబడు.. మాట్లాడు.. అక్కడ మాట్లాడకుండా పులివెందుల ప్రజలు ఎమ్మెల్యే అసెంబ్లీ కి పంపిస్తే.. అసెంబ్లీలో మాట్లాడు.. నువ్వు మిర్చి యార్డుకు వచ్చి మాట్లాడితే కేవలం రాజకీయ లబ్ధి కోసమే కానీ, ఏ మాత్రం కూడా రైతాంగానికి మేలు చేద్దామని ఆలో చనే లేదు.. గత ఐదేళ్ల పాలనలో ఎక్కడ కూడా మాట్లాడిన దాఖలాలు లేవు.2019-2022 మధ్యకాలంలో ధరలు పూర్తిగా పడిపోయాయి. అరోజు మీరు మిర్చి యార్డును సందర్శించారా? కనీసం ఒక్క మాట అయిన మాట్లాడావా? అలాంటిది ఇప్పుడుమాట్లాడే నైతిక అర్హత ఎక్కడిది? ఈ విధంగా అవినీతిపరులను, దొంగలను, దోపిడీదారులను ప్రోత్సహాస్తూ వారిని రైతుల మీద పంపి దోచుకుంటూ ముసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఫైబర్‌నెట్ కష్టాల్లో ఉంది

- గత నెలలో రూ.377 కోట్ల జరిమానా
- గత అధికారులతో కుమ్మక్కు అయ్యారా?
- ఆ ముగ్గురి తొలగింపునకు అభ్యంతరమేంటి?
- ఫైబర్ నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి



అమరావతి(చైతన్యరథం):ఏపీ ఫైబర్‌నెట్‌కు 78వేల కి.మీ ఆప్టికల్ కేబుల్ ఉన్నా సంస్థకు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంస్థ చైర్మన్ జీవీరెడ్డి తెలిపారు. దినేష్‌కుమార్ ఆగస్టులో చార్జ్ తీసుకున్నారు.. ఒక్కరోజు కూడా ఫైబర్ నెట్‌పై ఫోకస్ చేయలేదు. గత అధికారులతో కుమ్మక్కు అయ్యారా అన్న సందేహం వస్తోందని తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక ఫైబర్‌నెట్‌కు ఒక్క రూపాయి వచ్చింది లేదు. ఒక కొత్త కనెక్షన్ ఇవ్వలేదు.. ముగ్గురు అధికారులకు నోటీస్ పిరియడ్ ఇవ్వాలి.. సత్యరామ భరద్వాజ(చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్), సురేష్ (బిజి నెస్ హెడ్), శశాంక్ హైదర్ ఖాన్(ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్) ముగ్గురు అధికారుల సేవలు ఫైబర్‌నెట్‌కు అవసరం లేదని చెప్పారు. గతంలో తొలగించినవారిని ఇంతవరకు విధుల నుంచి తొలగించలేదు.. కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆదేశాలు అమలుచేయడానికి అధికారులకు ఉన్న అభ్యంతరం ఏమిటి? ఫైబర్‌నెట్‌లో జీఎస్టీ సమస్య వచ్చింది. దాంతో గత నెలలో రూ.377కోట్ల జరిమానా విధించారని చెప్పారు.

# వంశీకి హై కోర్టులో చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు

అమరావతి (చైతన్యరథం): హైకోర్టులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వంశీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పు రిజర్వు చేసింది. పిటిషన్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పునిచ్చింది. వల్లభనేని వంశీ ఆదేశాల మేరకే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిందని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. వాహనాలు దగ్ధం చేసి భయభ్రాంతులకు గురిచేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బాధితులు ఫిర్యాదుచేస్తే కేసు నమోదుచేసిన పోలీసులు.. అప్పట్లో నిందితులను అరెస్టు చేయలేదని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉండగా.. ఈ కేసు దర్యాప్తును నీరుగార్చారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ముందస్తు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై ప్రభావం పడుతుందని తెలిపారు. పిటిషనర్‌పై రాజకీయకక్షతోనే కేసు నమోదుచేశారని పిటిషనర్‌కు, దాడికి ఎటువంటి సంబంధం లేదని వంశీ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్, దాడి కేసులో ఇటీవల వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత

## - మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ప్రణాళికాబద్ధమైన చర్యలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని సచివాలయంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో మంత్రి ఫరూక్‌ను వక్ఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆఫీయా, షేక్ ఖాజ తో పాటు పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన పలు అంశాలు, వక్ఫ్ బోర్డు ద్వారా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలుకు సంబంధించి బోర్డు సభ్యులతో మంత్రి ఫరూక్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల సమర్థ నిర్వహణకు, పరిరక్షణకు, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై ఒక ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేసి మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించిందన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇవ్వనుందని మంత్రి ఫరూక్ తెలిపారు.

### రంజాన్ మాసంలో ప్రత్యేక వసతులు కల్పించాలి

రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాలు, దర్గాల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) నాయకులు కోరారు. గురువారం అమరావతి సచివాలయంలోని మంత్రి పేషీలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీ, తదితరులు మంత్రిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలని, టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని మసీదులకు మరమ్మతుల కోసం ప్రతి ఏటా ఇచ్చే రూ.25వేలు మంజూరు చెయ్యాలని, శిక్ష అనుభవిస్తున్న ముస్లిం ఖైదీలకు సహారీ, ఇఫ్తార్ ఏర్పాటు కొరకు జైళ్ల శాఖను ఆదేశించాలని, ప్రభుత్వం తరపున రంజాన్ ఉత్సవాలు (జష్నే రంజాన్) నిర్వహించాలని కోరారు. వచ్చే బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.3296 కోట్లు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ ఉలేమా వింగ్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ రషీద్, నాయకులు సగీర్, ఖాజా, అర్షద్, భాషా, తదితరులు పాల్గొన్నారు.

### నిధుల సమీకరణకు ఎంఎంఆర్‌డీఏ విధానాలపై..

# మంత్రి నారాయణ బృందం అధ్యయనం

- ముంబయిలో ఎంఎంఆర్‌డీఏ అధికారులతో భేటీ
- కీలక, ప్రభుత్వ ప్రాజెక్టులకు అనుసరిస్తున్న విధానాలపై ఆరా



ముంబయి (చైతన్యరథం): ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్‌డీఏ) నిధులు సమీకరిస్తున్న విధానాలను ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలుసుకున్నారు. మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు గురువారం ముంబయిలో పర్యటించి అక్కడ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా ఎంఎంఆర్‌డీఏ, సిడ్కో అధికారులతో మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంఎంఆర్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్ శంకర్ దేశ్ పాండే, ఇతర విభాగాల అధికారులు పాల్గొని తాము అనుసరిస్తున్న విధానాల గురించి వివరించారు. ముంబయి అభివృద్ధిలో ఎంఎంఆర్‌డీఏ కీలక పాత్ర వహిస్తోంది. ముంబయిలో రోడ్లు, మెట్రో రైలు, హౌసింగ్ ప్రాజెక్టులు చేపడుతోంది. రోడ్ల అభివృద్ధి, మెట్రో రైలు ప్లానింగ్, రవాణా ప్రణాళికలు, ఇళ్ల నిర్మాణం, రీజినల్ డెవలప్‌మెంట్, నిధుల సమీకరణపై మంత్రి నారాయణకు ఎంఎంఆర్‌డీఏ అధికారులు వివరించారు. ముంబయి మహానగరంలో విదేశీ పెట్టుబడుల సహకారంతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని తెలియపర్చారు. ముంబయి మహానగర అభివృద్ధిలో ఎంఎంఆర్‌డీఏ తీసుకుంటున్న విధానాలను ఏపీలోని నగరాల అభివృద్ధికి అమలు చేసే యోచనతో మంత్రి నారాయణ ఈ పర్యటన చేపట్టారు.

### పుట్టపర్తి నియోజకవర్గంలో చెరువులు, రిజర్వాయర్లను

# హంద్రీనీవా జలాలతో నింపాలి

## - మంత్రి నిమ్మలను కోరిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె



అమరావతి (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలో హంద్రీ నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లను నింపి భూగర్భ జలాలు పెంపొందించాలని, అందుకు అవసరమైన ఇరిగేషన్ పనులను త్వరగా చేపట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. విజయవాడలోని సచివాలయంలోని మంత్రి నిమ్మల రామానాయుడు ఛాంబర్‌లో గురువారం పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నియోజకవర్గంలో కొత్త చెరువు, బుక్కపట్నం, నల్లమాడ, ఓడీ చెరువు, ఆమడగూరు మండలాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయని, ఈ ప్రాంతంలో కొత్త చెక్ డ్యాంల నిర్మాణ పనులు చేపట్టాలని మంత్రిని కోరారు. హంద్రీ నీవా ద్వారా చెరువులను ప్రభుత్వం నింపుతోందని, ఆ చెరువుల్లో ఉన్న కంప చెట్లను తొలగించాలని, చెరువు కరకట్టలను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దీనిపై మంత్రి రామానాయుడు స్పందిస్తూ పుట్టపర్తి నియోజకవర్గంపై తమకు ప్రత్యేక అభిమానం ఉందని, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలు మార్లు ఈ విషయం తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. అవసరమైన ఇరిగేషన్ పనులు ప్రారంభించేలా తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన చెక్ డాంలు, చెరువు కరకట్టలకు మరమత్తులు చేపడతామని కూడా హామీ ఇచ్చారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

# కూటమి అభ్యర్థి ఆలపాటిని ఘనంగా గెలిపించాలి



- నాయకుడు ఎలా ఉండకూడదో జగన్‌ను చూసి నేర్చుకున్నాను
- రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన గత వైసీపీ ప్రభుత్వం
- కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

అవనిగడ్డ (చైతన్యరథం): రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై తొలిసారి విప్లవ శంఖం ఊదింది విద్యావంతులే అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ప్రగతి డిఎస్సీ కోచింగ్ సెంటరులో డీఎస్సీ విద్యార్థులతో మంత్రి సుభాష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జగన్ ఒక ఉన్మాది అని గ్రహించిన విద్యావంతులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి సామాన్య ప్రజలను చైతన్యపరచి కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో అత్యధికంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. అదే స్ఫూర్తితో ఈనెల 27వ తేదీ జరిగే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజవర్గానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు.

ఒక నాయకుడు ఎలా ఉండకూడదో జగన్ వద్ద తెలుసుకున్నానని, నాయకులు ఎలా ఉండాలో కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులను చూసి తెలుసుకున్నట్లు తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ లాంటి మానవతావాదులు తమ ప్రభుత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నారని తెలిపారు. పట్టభద్రులకు, డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనకు మెగా డీఎస్సీ గాని, ఒక్క నోటిఫికేషన్ గానీ ఇవ్వని జగన్ రాష్ట్రం నుంచి 40 పరిశ్రమలను వెళ్ళగొట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ఆరు లక్షల 83 వేల కోట్ల పెట్టుబడులు సాధించి యువతకు 4.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం మెగా డీఎస్సీ అమలు చేసి నిరుద్యోగ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించాలి

## - ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని పిలుపు



గుంటూరు (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని మంచి మెజారిటీతో గెలిపించాలని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపు ఇచ్చారు. గుంటూరులోని ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం నాయకులతో డాక్టర్ నూకసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలకు మద్దతు తెలిపేలా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఘనంగా గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధికి అంకితభావంతో కృషి చేసే ఆలపాటిని గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఎమ్మెల్సీగా గెలిపించాలని నూకసాని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి ఆలపాటి గెలుపే పట్టభద్రుల ధ్యేయం కావాలన్నారు. రాష్ట్ర పురోగతికి, విద్యావేత్తల ప్రయోజనాలకు కూటమి అభ్యర్థుల విజయమే కీలకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్లందరూ కూటమి అభ్యర్థి ఆలపాటికి మద్దతుగా నిలిచి, గెలుపునకు సహకరించాలని ఆయన కోరారు.

చైతన్యరథం

## వైసీపీకి బిగ్ షాక్... పలువురు కౌన్సిలర్లు టీడీపీలో చేరిక



పార్వతీపురం (చైతన్యరథం): పురపాలక సంఘంలో వైసీపీకి బిగ్‌షాక్ తగిలింది. కొంతమంది కౌన్సిలర్లు టీడీపీ ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పురపాలక సంఘం 23, 24, 19 వార్డులకు చెందిన కౌన్సిలర్లు మంతిన రవికుమార్, ఆయన తల్లి, 19వ వార్డు కౌన్సిలర్ బోదయ్య ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. రవికుమార్ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, రెండుసార్లు కౌన్సిలర్గా గెలుపొందారని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి ఎమ్మెల్యే విజయ్ చంద్ర నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి నచ్చి పార్టీలో చేరుతున్నట్లు పురాభివృద్ధికి తమవంతుగా ముందుకు వచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్టీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి సాగుదామని పిలుపునిచ్చారు.

## పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

- **ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పిలుపు**



కురుపాం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న పాకలపాటి రఘువర్మకి మీ మొదటి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు కురుపాం మండల కేంద్రంలో పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుపాంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవాన్ని ఇచ్చే కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థిని తప్పనిసరిగా గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఎంపీపీ రమణమూర్తి, సుఖేష్, ప్రతాప్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించండి

- **నియోజకవర్గ ఓటర్లకు ఎమ్మెల్యే శిరీష దేవి పిలుపు**




రంపచోడవరం (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శిరీష దేవి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్‌లు రంపచోడవరం మండల కేంద్రంలో జీవీవీకే స్కూల్, ఎంపిడిఓ కార్యాలయం, వైటీసీ ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన వారిని కలిసి ఎన్డీయే కూటమి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంని ఈనెల 27న జరగబోయే ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటును ఒకటి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, అడబాల బాపిరాజు, నిరంజనీ దేవి, సింహాచలం, సలాది బాపిరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్ రావు, బుల్లి కొండలు దొర, పండా బాబీ, చోటు, సురేష్ , అచ్చి బాబు,గణపతి, జనార్ధన్, మైనారిటీ నాయకులు ఇబ్రహీం, పెంటమ్మ, కారు లక్ష్మి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి : నిమ్మల



రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకం, రాక్షస, నియంతృత్వ, కక్షలు, వేధింపులు, విధ్వంస పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తారని.. నేడు కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరిగాయనే ఆనందంతో సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు పట్టభద్రులు కూడా కూటమి ప్రభుత్వ పాలన పట్ల నమ్మకంతో ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రం మొత్తం మీద 93శాతం స్ట్రైక్ రేటుతో గెలిస్తే, ఉమ్మడి గోదావరి జిల్లాలో 100శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించడం జరిగిందని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కూడా 100శాతంతో గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు కూడా ఆయనకే ఏకపక్షంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఏ గ్రామం, వాడ, ఇంటికి వెళ్లిన తెలుస్తుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో కూటమి నేతలతో జరిగిన సమావేశం అనంతరం పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకు మూడు పార్టీల నేతలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయని, ఉదయం సాక్షి పేపర్ వచ్చే కంటే ముందే పోలీసులు మా ఇళ్ళ మీదకు వచ్చి మమ్మల్ని అరెస్టులు చేసే వారిని గుర్తు చేశారు. నాటి వైసీపీ పాలన అంతా, విధ్వంసం,కక్షలు, కార్పన్యాలు, కూల్చివేతలు తోనే సాగిందన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కి పోయిందని, అభివృద్ధి పూర్తిగా అడుగంటి పోయిందని తెలిపారు. నాడు జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమం కోసం చేసింది శూన్యం అని, పంటలకు ఇన్స్యూరెన్స్ చేయించాలని తెలియని వ్యక్తి జగన్ అని, రైతుల గురించి గానీ వ్యవసాయం గురించి గానీ మాట్లాడే అర్హత జగన్మోహన్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. గుంటూరు మిర్చి యార్డులో రైతుల కష్టసుఖాలు తెలుసుకుంటానంటూ వారిపై దండయాత్ర చేసినట్లుగా ఉందన్నారు. నాడు ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి, అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని రంగాలను, అన్ని వర్గాల ప్రజలను అనగదొక్కారని, అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు పరదాలు చాటున దాక్కొన్న జగన్, పదవి కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి రావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

## కూటమి ప్రభుత్వంలో అక్రమాలు, అన్యాయాలకు తావులేదు : కొండపల్లి

విజయనగరం (చైతన్యరథం): జిల్లాలో కొంతమంది వైసీపీ నేతలు వారు చెప్పిన పనిచెయ్యని అధికారులపై చిందులేస్తూ, బెదిరిపులకు పాల్పడుతున్న వైసీపీ నేతలు ఇకపై తీరు మార్చుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అదితితో కలిసి నిర్వహించినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వం మారి 8 నెలల కావస్తున్నా రూల్స్‌కు విరుద్ధంగా పనులు చెయ్యమంటే ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇదేం వైసీపీ ప్రభుత్వం కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో అక్రమాలు అన్యాయాలకు తావులేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై అధికారులు దృష్టిసారించారన్నారు. పార్టీలకు అతీతంగా, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు.

## గల్ఫ్ బాధితులను ఆదుకోండి ... బెందాళం అశోక్‌కు బాధితుల వినతి



ఇచ్ఛాపురం (చైతన్యరథం) గల్ఫ్ దేశాలకు పంపిస్తామని చెప్పి మోసపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ దాసరి రాజు కోరారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ముకుందరావును కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బాధితులతో కలసి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను రామయ్యపుట్టుగలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన సుమారు 60 మంది బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## భారీగా తగ్గిన టమాటా ధరలు... లబోదిబోమంటున్న రైతులు



సాలూరు (చైతన్యరథం): టమాటా ధర భారీగా తగ్గింది. కిలో రూ. మూడు నుంచి రూ.5 లోపే పలుకుతోంది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాలూరు మండలంలో దుగ్ధసాగరం, నెలిపర్తి గ్రామాల్లో టామాటా అధికంగా సాగు చేసే వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం పట్టణంలో పలు చోట్ల కొందరు ట్రేలతో వాటిని విక్రయిస్తున్నారు. 25 నుంచి 30 కేజీల టామాటాను వంద రుపాయలకు విక్రయిస్తున్నా.. ఎవరూ కొనడం లేదని రైతులు వాపోతున్నారు. మొత్తంగా ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన టామాటాను పొలాల్లో వదిలేయలేక.. గిట్టుబాటు ధర పొందలేక వారు నానా అవస్థలు పడుతున్నారు.

## పాకలపాటి రఘువర్మని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



పాడేరు (చైతన్యరథం) : ఈ నెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు కోరారు. ఈ మేరకు స్థానిక పాఠశాలలు, కళశాలలకు వెళ్లి ఉపాధ్యాయులతో చర్చించి కూటమి అభ్యర్థికి ఓటేయాలని కోరారు. మంప ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, గురుకుల పాఠశాల, కొయ్యూరులో ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ వన్ టు గవర్నమెంట్ హై స్కూల్, అర్జెపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్, కస్తూరిబాయ్ గర్ల్స్ కాకరపాడులో గురుకుల కళాశాలలో టీచర్స్‌తో మాట్లాడి పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, మండల అధ్యక్షులు పొటుకూరు సన్యాసిరావు, సీనియర్ నాయకుడు వరహాలు బాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొర్రు పుల్లయ్య, ఎక్స్ ఎంపీటీసీ కిలే బాలరాజు, మొట్టడం శ్రీనివాస్, శోభ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానవంతుడు పేరాబత్తులకు పట్టం కడదాం : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి విజ్ఞాన వంతుడైన పేరాబత్తుల రాజశేఖరానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన 37వ డివిజన్లో పరిశీలకులు బత్తుల తాతబాబు, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం మంచి ఆలోచనపరులని, నిరుద్యోగుల సమస్యల పట్ల గళం వినిపిస్తారని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## రోడ్లు, డ్రైన్లు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ●టూ వీలర్ పై సుడిగాలి పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మౌలిక సదుపాయాలు ఏర్పాటులో భాగంగా గ్రామంలో జరుగుతున్న రోడ్లు, డ్రైన్లు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గురువారం పిడింగొయ్యి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి టూవీలర్‌పై ఎమ్మెల్యే గోరంట్ల సుడిగాలి పర్యటన నిర్వహించి, గ్రామంలో నూతనంగా నిర్మాణం జరిగిన అనేక రోడ్లను పరిశీలించారు. ఆ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వద్దకు చేరుకొని, ఎంతో కాలంగా కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడ్డామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే తమ గ్రామంలో అనేక రోడ్లను నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో త్వరలో మొదలు పెట్టబోయే డ్రైనేజీ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్, ఫ్యూచర్ కిడ్స్ చైర్మన్ యేలేటి రవిబాబు, మట్ట శ్రీనివాస్, ముప్పిడి రాంబాబు, కోరాడ వెంకటేష్, మరకుర్తి వెంకటేశ్వరరావు, చిచ్చారి సుబ్బారావు, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని గెలిపించండి : పంతం నానాజీ పిలుపు



కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడు నెలల పరిపాలన చూసి రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటేసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కూటమి నేతలు కోరారు. గురువారం నియోజకవర్గం రూరల్ మండలం తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ గ్రామాల్లో కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్‌కి మద్దతుగా ఆయా గ్రామాల్లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎన్నికల పరిశీలకులు ఎస్. సుధాకర్, చప్పిడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ నాయకులు వి.వై దాసు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, రంభాల వెంకటేశ్వరరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని, సూపర్ సిక్స్ పథకాలకు పూర్తిగా నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తారని, ప్రతి గ్రామంలోనూ పట్టభద్రులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుని వారితో ఓటు వేయించేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

## పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటేయండి : అయితాబత్తుల



అమలాపురం (చైతన్యరథం): నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక పట్టభద్రుల ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థికి ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, అమలాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న, టీడీపీ గ్రామా కమిటీ ప్రెసిడెంట్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, సర్పంచ్ ఇసుకుపట్ల జయమణి రఘుబాబు, పోలిశెట్టి ఉమా, పోలిశెట్టి శివాజీ, సుంకర చిన్నబ్బాయి,సుంకర రాంబాబు, దంగేటి రవీంద్రనాథ్ నిమ్మకాయల, పేరయ్య నాయుడు, ఆకుల జోగయ్యనాయుడు, బుసీ బుచ్చియ్యదొర, బుంగ పండు, మాకే విశ్వనాథం, కోళ్ల రాంబాబు, బడుగు అజునరావు, కొల్లు పెద్దిరాజు, పోలిశెట్టి చిన్న, పోలిశెట్టి సురేష్, గొల్లకోటి గంగాధర్, రొక్కల సందీప్, ఆకుల ప్రకాష్, గొల్లకోటి రాంబాబు, కుంపట్ల వెంకన్నబాబు, కుంపట్ల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యువత భరోసా కూటమి ప్రభుత్వం బాధ్యత : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): యువతకు భరోసాగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా నియమించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించడమే దాదాపు విజయం ఖాయమైందని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిత్యం బిజీగా ఉండే పేరాబత్తుల రాజశేఖర్‌కు అన్ని వర్గాలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో 17 పోలింగ్ స్టేషన్ లు,11వేల 159 మంది పట్టభద్రుల ఓట్లు వున్నాయని అన్నారు.కోనసీమలో 95 పోలింగ్ కేంద్రాలు,కోనసీమ జిల్లాలో మొత్తం 64 వేల మంది ఓటర్లు ఉన్నారని అలాగే ఉభయ గోదావరి జిల్లాలో 456 పోలింగ్ కేంద్రాలు,3 లక్షల 14 వేల 984 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే 6 లక్షల కోట్ల పెట్టుబడులతో కంపెనీలు తీసుకొస్తున్నాయని చెప్పారు.దాంతో 4 లక్షల 10 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు.యువత భవిష్యత్తును తీర్చిదిద్దేది కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు.నాడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలు అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందని త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సిద్ధంగా ఉన్నామని వచ్చే విద్యా సంవత్సరానికి నూతన ఉద్యోగులు విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.

### పూర్తి మద్దతుతో రాజశేఖర్‌ను గెలిపిస్తాం: జనసేన ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్

తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు పూర్తి మద్దతుతో గెలిపిస్తానని జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలో భారీ మెజారిటీ వచ్చేలా జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

### రాజశేఖర్ గెలుపు తథ్యం : కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం తథ్యమని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీకులు పీవీ గణేష్ కుమార్ అన్నారు.కొత్తపేటలో మంచి నాయకత్వం ఉందని నియోజకవర్గంలో ఉన్న ఓట్లన్నీ దాదాపు కూటమి అభ్యర్థి రాజశేఖర్‌కే దక్కించుకుంటారని చెప్పారు.

## నరసాపురంలో కూటమి నేతల ఎన్నికల ప్రచారం



నరసాపురం (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు పిలుపునిచ్చారు. గురువారం పచ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం, నరసాపురం రూరల్ మండలంలో సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రభుత్వ కార్యలయాలు, అంగన్వాడీ సెంటర్లులో పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి, నరసాపురం నియోజకవర్గ ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల పరిశీలకులు సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీలకు మళ్లీ మంచిరోజులొచ్చాయి : టీడీపీ ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇందులో భాగంగా ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ అన్నారు. రాష్ట్రంలోని ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞత సభ మరియు ప్రత్యేక దువ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు వేల మసీదుల్లో ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్లకు రూ.5వేలు ఇచ్చేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం అమలు చేస్తున్నారని, ఇది ముస్లింల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఇమామ్ లు, మౌజన్ల ఆరు నెలల గౌరవ వేతనం రూ.45 కోట్లు విడుదల చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ముస్లింలకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు.

# ఆలపాటి రాజాకి ఓటేయండి... నక్కా ఆనందబాబు ప్రచారం



వేమూరు (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్, పెదపులివర్రు, ఎస్ఎస్‌సీ పరిషత్ హైస్కూల్, పల్లెకోన జిల్లా పరిషత్ హైస్కూల్, సురేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ఐలవరం జిల్లా పరిషత్ హై స్కూల్స్‌లోని ఉపాధ్యాయులును కలిసి ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీమంత్రి నక్కా ఆనందబాబు కోరారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

# తొలి ప్రాధాన్య ఓట్లన్నీ ఆలపాటికే పడేలా కృషి చేయాలి: చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో తొలి ప్రాధాన్య ఓట్లన్నీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కే పడేలా కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందరికీ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులు ఓటువేసే సమయంలో... పీడీఎఫ్ అభ్యర్థిగా నిలిచిన లక్ష్మణరావు వెనక ఉన్నది ఎవరో గ్రహించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ముసుగు రాజకీయాల్ని ఛేధించాల్సిన సమయం వచ్చిందని, ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారానే అది నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు కృష్ణా - గుంటూరు పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలి కోరుతూ గురువారం చీఫ్ విప్ జీవీ విస్తృత ప్రచారం చేశారు. వినుకొండ పట్టణంతో పాటు నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు మండల కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి ఆలపాటికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పట్టభద్రులు, ఉద్యోగులను ఆత్మీయంగా పలకరించి కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయమ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా కూటమి వైపు సానుకూలంగా ఉండడం శు భపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, గంగినేని అంజయ్య, భూపతి రావు, గంగినేని రాఘవ, ముంద్రు సుబ్బారావు పాల్గొన్నారు.

# పెడనలో కూటమి నేతల ఇంటింటి ప్రచారం



పెడన (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెడనలో కూటమి పార్టీల నేతలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెడన నియోజకవర్గంలోని నందిగామ గ్రామంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటేయాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘు రామరాజు, మండల టీడీపీ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి శీరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యమని ఏడు నెలల కూటమి పాలనలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు ఛీకొట్టిన కొంతమంది వైసీపీ నాయకుల్లో ఇంకా మార్పు రాకపోవడం బాధాకరమన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ తొలి ప్రాధాన్యతా ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరాతోపాటు ఎన్డీయే నాయకులు ఉపాధ్యాయులను కోరారు. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్టీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్డీయే కూటమి నేతలు గురువారం పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్‌లోని శ్రీ తెలప్రోలు రాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, అన్నపూర్ణ దేవి హైస్కూల్‌లో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు కోగంటి రామారావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, 50వ డివిజన్ కార్పొరేటర్ మారుపిల్లా రాజేష్, కార్పొరేటర్ అప్పాజీ, మాజీ కార్పొరేటర్ సుఖాసీ సరిత, గుర్రం కొండ, డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు, సోలాంకిరాజు, బీజేపీ నాయకులు భోగవల్లి శ్రీధర్‌లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిఓటు పోలయ్యే విధంగా చూడండి : దేవినేని ఉమా



పొన్నూరు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుంటూరు జిల్లా పొన్నూరులో పార్టీ కార్యాలయంలో కూటమి నేతలతో మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి వారికి దిశానిర్దేశం చేశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లతో మాట్లాడి ప్రతిఒక్క ఓటు పోలయ్యే విధంగా చూడాలని సూచించారు. సీపీఎస్ రద్దు చేస్తానంటూ జగన్ మోసం చేశాడని, ఐదేళ్లలో డీఎస్సీ మాట మరచి సొంత ప్రయోజనాల కోసం పనిచేసి విధ్వంస పాలనకు తెరతీశారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం 16వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతుందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కూటమి కార్యకర్తలు కృషి చేయాలని, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. బూత్‌ల వారీగా బాధ్యత తీసుకుని పనిచేయాలని దేవినేని ఉమా ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధ్యాయుల గౌరవం నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు... మద్యం షాపుల ముందు ఉపాధ్యాయులను నిలబెట్టిన చరిత్ర జగన్‌ది

- ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన టీడీపీ మహిళా నేత గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి కూడా ఉపాధ్యాయుల గౌరవం నిలబెడుతూనే ఉందని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపులు వద్ద పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం ఉదయం లబ్బీపేటలోని సిద్ధార్థ మహిళా కాలేజీల మరియు బెంజ్ సర్కిల్ వద్ద గల గౌతమ్ డిగ్రీ కాలేజీలలోని ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ పట్టభద్రులను అనురాధ కలిసి ఆలపాటి రాజాని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమర్థత గల నాయకుడని అటువంటి వ్యక్తి శాసనమండలిలో ఉంటే పట్టభద్రుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను కౌన్సిలింగ్ ద్వారా వారి సీనియార్టీ ప్రకారం వారు కోరిన విధంగా బదిలీలు చేయడం జరిగిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు అనుకూలంగా ఉన్నవారికి, వైసీపీ నాయకుల రికమండేషన్ ఉన్నవారికి అడిగిన చోటికి బదిలీ చేసి మిగిలిన ఉపాధ్యాయులను వేధించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీపై సంతకం చేశారని, పట్టభద్రులైన వారికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అనేక రకాలుగా సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఎక్కడ బ్రేకులు పడకుండా ఉండేందుకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు ముందు ఒకటి అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పేరేపి ఈశ్వర్, మల్లెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రమావత్ హైమా నాయక్ కుటుంబానికి చీఫ్ విప్ జీవీ పరామర్శ



వినుకొండ (చైతన్యరథం): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి మృతి చెందిన రైతు రమావత్ హైమా నాయక్(45) కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం పరామర్శించారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని, అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం హనుమాపురం గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రమావత్ హైమానాయక్ ప్రాణాలు కోల్పోయారని. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనతో దిక్కు తోచనిస్థితిలో పడిన రైతు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో హైమా నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.







# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే సీఎం లక్ష్యం

- గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం
- భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి
- వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా చుడాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాల్లో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రామాపురం, చిన్నమండెం, సంబేపల్లి మండలాల్లో గురువారం మంత్రి మండిపల్లి పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

వాటిలో భాగంగా రామాపురం టౌన్‌లో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

రాబోయే రోజులలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ప్రజా దర్బార్**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాల నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు రెవిన్యూ అధికారులు కూడా భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధ్యతల సమస్యలను మంత్రి మండిపల్లి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నడిగడ్డపల్లె:** రామాపురం మండలం, నడిగడ్డపల్లెలో 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి మండిపల్లి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని దీంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మించడం జరిగిందని మంత్రి మండిపల్లి అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**సంబేపల్లి :** సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామం, పెద్దజంగంపల్లెలో 10, లక్షలతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి భూమి పూజ చేశారు. గ్రామాలలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేయడమే ప్రభుత్వం యొక్క లక్షమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి పేర్కొన్నారు.

గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పెద్ద జంగంపల్లి గ్రామ ప్రజలు మంత్రి పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మండలంలో మహిళలతో ముఖా ముఖి

**- పులివర్తి సుధా రెడ్డి**



పాకాల, (చైతన్యరథం): పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీలో మహిళలతో ముఖా ముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివర్తి సుధా రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డికి ఆ గ్రామ కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

ముఖ్యంగా ఎమ్మెల్యే సొంత మండలం పాకాల మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేశారు.

రామాపురం గ్రామ పెద్దలను పంచాయతీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని, అధికారులు దృష్టికి తీసుకెళ్తానని సుధా రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

**-మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ**




శ్రీకాళహస్తి, (చైతన్యరథం): క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ ముని రామయ్యలు అన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని దక్షిణ కైలాస్ నగర్ లోని టెన్నిస్ క్రీడా మైదానంలో జరుగుతున్న అయిస్టా టెన్నిస్ క్రీడలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా మైదానంలో ఆడుతున్న వృద్ధ క్రీడాకారులను చూస్తే క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారనేది తెలుస్తుందన్నారు. క్రీడల వల్ల మానసిక, శారీరక రుగ్మతలకు దూరంగా ఉండటమే కాకుండా దేహ దారుడ్యానికి దోహద పడతాయన్నారు.

### అన్నదాతలను ఆదుకోవడమే టీడీపీ లక్ష్యం

## వ్యవసాయ సహకార భవన ప్రారంభం

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

- రైతుల కోసం గ్రామాలలో "మల్టిపర్పస్" గౌడోన్స్ ప్రారంభం.
- కనీస గిట్టుబాటు ధర కల్పిస్తాం
- పడుగుపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో "అగ్రి అవుట్ లెట్"



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు కళ్లాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ భవనంతో పాటు పాటూరు, చెర్లోపాళెం, వేగూరు, పోతిరెడ్డి పాళెం గ్రామాల లో అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా "మల్టిపర్పస్" గౌడోన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం కల్పించిన కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో సహాయపడే సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా రైతులను కోరారు. తక్కువ వడ్డీకి రుణాలు, నాణ్యత గల విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు. జిల్లాలోనే ప్రప్రథమంగా పడుగుపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో "అగ్రి అవుట్ లెట్" ప్రారంభించడం చాలా సంతోషకర విషయమన్నారు. "అగ్రి అవుట్ లెట్" ద్వారా రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు రాయితీ ధరలపై అందివ్వడంతో పాటు బియ్యం విక్రయాలు చేయడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్నదాతల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకై సీఎం చంద్రబాబు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 43 వేల 402 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు చేయడంతో పాటు సబ్సిడి పై విత్తనాలు, ఎరువుల సరఫరాకు సంబంధించి దాదాపు 300కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గుర్రప్ప, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి పక్కా రోడ్లు నిర్మించడమే కుటమి ప్రభుత్వ ధ్యేయం

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, (చైతన్యరథం): నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో పక్కా రోడ్లు నిర్మించడమే కుటమి ప్రభుత్వ లక్ష్యం అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చూరు గ్రామపంచాయతీలో గల తిమ్మినాయిడి కండ్రిగ గ్రామం నుండి ఉచ్చూరు వరకు 1500 మీటర్లు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామస్తుల కోరిక మేరకు అంగన్వాడి కేంద్రం మంజూరు, సురక్షితమైన మంచినీటి సరఫరా వంటి వసతులు ఏర్పాటు చేయాలని కోరడంతో ఆమె వాటిని కూడా అధికారులతో చర్చించి మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశయ, సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే సమస్యలు అయితే వాటిపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి తిరుమురు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిగా మారిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రధాన ఉపాధ్యాయులతో విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటి పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో సుమారు రూ 2 కోట్లతో బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు అయితే ఆ తర్వాత ఏర్పడిన వైసిపి ప్రభుత్వం వాటిని పూర్తిగా పట్టించుకోలేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ కూటమి ప్రభుత్వం హయాంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పూర్తిచేసి అందించాలని కోరారు. ఈ భవనం నిర్మాణం పూర్తి అయితే ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సైన్సు మ్యాథ్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అక్కడే పక్కన ఉన్న జూనియర్ కళాశాల , ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. 9వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే సైన్స్ పాఠాన్ని బోధించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే కాదు.. రాష్ట్ర భవిష్యత్తు కూడా మీరే మార్చాలి

**●ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పరిటాల శ్రీరామ్ పిలుపు**

**●పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**



విజయవాడ (చైతన్యరథం): ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తు మార్చడమే కాదు.. రాష్ట్ర భవిష్యత్తును మార్చే బాధ్యత కూడా తీసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు శ్రీరాం విజయవాడ నగరంలో పర్యటించారు. నగరంలోని మొగల్రాజపురంలోని పి.బి.సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో శ్రీ చైత్యన విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు కుమారుడు క్రాంతి, కార్పొరేటర్ ఉషారాణి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా కీలకమని. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా పయనిస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా మేధావులు నిలవాలన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లిందన్నారు. ఒక్కొక్కరి పై రెండు నుంచి మూడు లక్షల రూపాయలు అప్పుల భారం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే మనం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతుగా నిలవాలన్నారు. గతంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కే ఎందుకు ఓటు వేయాలన్నది కూడా మీరు ఒకసారి గమనించాలన్నారు.

# కూటమి అభ్యర్థిని గెలిపించండి



నరసరావుపేట (చైతన్యరథం): రానున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నరసరావుపేటలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ వాలంటీర్స్, కూటమి ముఖ్య నాయకుల సమావేశంలో పల్నాడు జిల్లా టీడీపీ ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

## బాలికల రక్షణ, భవిత కోసం "ఆద్య" పేరుతో సరికొత్త కార్యక్రమం

**●రాష్ట్రంలోనే తొలిసారి నసనకోట ఎంజేపీ పాఠశాలలో ప్రారంభం**

**●ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం**



రాప్తాడు (చైతన్యరథం): బాలికల శక్తిని తెలియజేస్తూ... సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్రంలో తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు "ఆద్య" అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నసనకోట ఎం.జే.పి బాలికల పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న, అనంతపురం ట్రైనీ కలెక్టర్ వినూత్న, లాయర్ పరిటాల శైలజ, డీఎస్పీ హేమంత్, డీంఎహెచ్ఓతో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రేమ, వ్యామోహాలు, సోషల్ మీడియా వంటి వాటికి ఆకర్షితులు కాకుండా అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో ఆద్య కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... ఆద్య అంటే దుర్గా దేవి అని.. ధైర్యం, శక్తి అని అన్నారు. మహిళలు, ముఖ్యంగా బాలికలు ధైర్యంగా సమాజంలో రాణించాలని సూచించారు. నాకు వంటిళ్లు తప్ప వేరే ప్రపంచం లేదని.. ఆ రోజుల్లో నా భర్తను కోల్పోయి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. శవాలను దాటుకుని నామినేషన్ వేసిన రోజులు ఉన్నాయన్నారు. ఆ తర్వాత రాజకీయాల్లో రాణిస్తున్నామని చెప్పారు. ఇలాగే ప్రతి మహిళ ధైర్యంగా అడుగులు ముందుకేయాలని సూచించారు. తల్లిదండ్రుల సహకారంతో రాణించిన ట్రైనీ కలెక్టర్ వినూత్న, పేద కుటుంబం నుంచి వచ్చిన జిల్లా ఎస్పీ రత్నను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నేటి తరంలో టెక్నాలజీ పెరిగిపోయి.. చిన్నవయసులోనే పెడదోవ పడుతున్నారన్నారు. 10వ తరగతి కూడా చదవకుండానే ప్రేమలో పడటం, గర్భం దాల్చడం ఆ తర్వాత మోసం వంటివి నిత్యం చూస్తున్నామన్నారు. అలాంటి వాటిని అరకట్టాలంటే.. ముందుగా పిల్లల్లో మార్పు రావాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికలను అను నిత్యం గమనిస్తుండాలన్నారు. ఇటీవల కాలంలో చిన్న పిల్లలపై 70ఏళ్ల వారు కూడా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని.. చదువుకునే ఆడపిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై ఏవో కేసులు పెట్టడం కాదని.. కచ్చితంగా ఎన్కౌంటర్ చేయాలని.. అప్పుడే అలాంటివి మరోసారి జరగవన్నారు. పాఠశాలల పిల్లలకు ఇలాంటి అంశాల మీద అవగాహన కల్పించేలా ఆద్య కార్యక్రమాన్ని రూపొందించిన రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యే సునీత అభినందించారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జయసూర్య



నందికొట్కూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నందికొటూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బానకచర్ల గ్రామంలో సర్పంచ్ ఆవుల జయసుధ, నారాయణరెడ్డి దంపతులతో కలిసి నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, హరినాథరెడ్డి, చంద్రశేఖర్, గోవిందు, ఆదిరెడ్డి, పూసలక్రిష్ణ, లింగేశ్‌గౌడ్, మోహన్‌గౌడ్, ఏసేపు, అలీసాహెబ్ అధికారులు పాల్గొన్నారు. మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న హాస్పిటల్ సమాఖ్య అభివృద్ధి సమావేశానికి ఎమ్మెల్యే జయసూర్య హాజరయ్యారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్య శాలను, బిడ్డకు తల్లిపాలు ఇచ్చు గదులను ప్రారంభించారు. అంగన్‌వాడీలు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య అన్నారు. మండల కేంద్రం మిడుతూరు గ్రామంలోని ఏపీ మాడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రతి మహిళ స్వయం ఉపాధితో లక్షాధికారులుగా ఎదగాలని జయసూర్య అన్నారు. నందికొట్కూరులోని శ్రీ శక్తి ఉపాధి హామీ భవనములో స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవస్థాపక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సర్వోత్తంరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి అజాతశత్రువు 'ఆలపాటి'ని గెలిపించాలి

**● రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ 'వీరంకి' పిలుపు**



కైకలూరు (చైతన్యరథం): పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి, శాసనమండలిలో వారి వాణి వినిపించేందుకు అజాతశత్రువుగా పేరుగాంచిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా మండల కేంద్రం కలిదిండిలో ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి గురుమూర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని పట్టభద్రులను స్వయంగా కలిసి ఆలపాటి గెలుపు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వీరంకి మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధితోపాటు విద్యారంగం బలోపేతానికి సీఎం చంద్రబాబు కృషి, దూరదృష్టి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అనేక సంస్థలు ఏర్పాటుచేస్తున్నారని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ప్రణాళికాబద్దంగా ముందుకుసాగుతున్నారన్నారు. ఇప్పటికే 4లక్షల మంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రభుత్వపరంగా చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. పలు సంస్థలతో ఒప్పందాలు, పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం రాష్ట్రంలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాజధాని అమరావతిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ను బరిలో దించారని, పట్టభద్రులంతా ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి అమరావతికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో పట్టభద్రులంతా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో అఖండ విజయం చేకూర్చాలని కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి కోరారు.

# సీఎం అవుతాననుకోలేదు

**- ప్రధాని మోదీకి ధన్యవాదాలు**

**- ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి రేఖాగుప్తా**



ఢిల్లీ: ఎందరో ఉద్దండులు పోటీపడుతున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పదవికి తనను ఎంపిక చేస్తారని ఊహించనే లేదని ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేఖా గుప్తా.. మీడియాతో మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు సీఎంను అవుతానని నాకు తెలియదు.. 48మంది ఎమ్మెల్యేల్లో ఒకరిగా బీజేపీ శాసనసభాపక్ష సమావేశానికి వెళ్లాను.. కానీ పర్వేష్ వర్మ నా పేరు ప్రతిపాదించిన తర్వాతే విషయం తెలిసిందని తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్చి ఎనిమిది నాటికి ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 అందజేస్తామని తెలిపారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. అలాగే ఈ పదవికి తనను ఎంపిక చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారిక నివాసంగా వినియోగించిన శీష్ మహల్‌ను మ్యూజియంగా మారుస్తామని రేఖాగుప్తా వెల్లడించారు.

పార్టీ కేంద్ర పరిశీలకులు రవిశంకర్ ప్రసాద్, ఓపీ ధన్‌ఖడ్ సమక్షంలో బుధవారం సమావేశమైన 48 మంది ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు శాసనసభాపక్ష నేతగా 50 ఏళ్ల ఓబీసీ నేత రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. దీంతో తొలినుంచీ ముఖ్యమంత్రి పదవిని ఆశించిన పర్వేష్ వర్మకు నిరాశే ఎదురైంది. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన ఆయన.. ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను ఓడించారు. రేఖ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

ఇక, అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఢిల్లీలో 'శీష్ మహల్' పేరు విపరీతంగా వినిపించిన సంగతి తెలిసిందే. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో సివిల్ లైన్స్‌లోని 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లాను అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ బంగ్లాను శీష్ మహల్ (అద్దాల మేడ)గా బీజేపీ అభివర్ణించింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దేశంలో నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ఎన్నికల ప్రచారంలో భాగంగా కేజ్రీవాల్‌ను ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ బీజేపీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. బీజేపీకి ఘన విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని బీజేపీ యోచిస్తున్నట్లు ఇదివరకే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి కొత్తగా వచ్చే సీఎం అందులో ఉండకపోవచ్చని ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. వాటికి తగ్గట్టే రేఖా గుప్తా నుంచి స్పందన వచ్చింది. శీష్ మహల్‌ను మ్యూజియంగా మారుస్తామని ఆమె ప్రకటించారు.

నాడు ఢిల్లీ అసెంబ్లీ నుంచి గెంటేసినంత పని..

# నేడు అదే శాసనసభకు స్పీకర్‌గా!



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. ఈ క్రమంలో ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్ గుప్తా ను పార్టీ ఎంపిక చేసింది. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. కాగా, తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం. 2015లో ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే అల్కా లాంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆ రోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. గుప్తాను మార్షల్స్ భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇక, ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు.

# నైతిక విలువలు పాటించాలి

**- ఓటీటీలు, సామాజిక మాధ్యమాలకు కేంద్రం హెచ్చరిక**




ఢిల్లీ: ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు నైతిక విలువలు పాటించాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ (ఐజీఎల్) కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదీయా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఏ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది.

ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం గురించి ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ కలిపేయాలని ఓ పిటిషన్ లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంటును నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..అని కేంద్రాన్ని కూడా ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజా ప్రకటన జారీ చేసింది.

# 30 ఏళ్లనాటి కేసు.. మహారాష్ట్ర మంత్రికి రెండేళ్ల జైలు



నాసిక్: దాదాపు 30 ఏళ్ల క్రితం మోసానికి పాల్పడిన కేసులో ఎన్సీపీ నేత, మహా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాణిక్ రావు కొకటేకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. మంత్రితో పాటు అతని సోదరు డికీ జైలుశిక్షతో పాటు రూ.50 వేలు జరిమానా విధించిస్తూ నాసిక్ కోర్టు తీర్పు వెలువరించింది. నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ కోటాలో ఫ్లాట్లు పొందారని మాజీ మంత్రి, దివంగత టీఎస్ డిఘోలే అప్పట్లో చేసిన ఫిర్యాదుతో కోకటే సోదరులపై కేసు నమోదైంది. 1995 నాటి ఈ కేసులో మొత్తం 10 మంది సాక్షుల ను విచారించిన నాసిక్ జిల్లా సెషన్స్ కోర్టు.. కోకటే సోదరులిద్దరినీ దోషులుగా తేల్చి గురువారం శిక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది.

మరోవైపు, కోర్టు విచారణకు హాజరైన మంత్రి మాణిక్ రావు మాట్లాడుతూ.. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరైందని తెలిపారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లానని చెప్పారు. ఈ కేసులో మొత్తం 10మంది సాక్షులను విచారించినట్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెల్లడించారు. తమకు సొంత ఫ్లాట్లు లేవని, ఆర్థిక పరిస్థితి బాగాలేదని పేర్కొంటూ నకిలీ పత్రాలను సృష్టించి ఫ్లాట్లు పొందారని తెలిపారు.

మహా కుంభమేళాలో స్నానాలు చేస్తున్న

# మహిళల వీడియోల విక్రయం

**- సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్న వైనం**

**- వివరాల కోసం మెటాను ఆశ్రయించిన యూపీ పోలీసులు**



ప్రయాగ్‌రాజ్: మహా కుంభమేళాలో స్నానాలు చేస్తున్న మహిళల వీడియోలు అమ్మకానికి పెట్టిన వారిపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ క్రమంలో కుంభమేళాలో స్నానం చేస్తున్న మహిళా భక్తుల వీడియోలు విక్రయిస్తున్న రెండు సామాజిక ఖాతాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు యూపీ పోలీసు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల గోప్యత, గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి వీడియోలను కొన్ని ప్లాట్‌ఫామ్‌ల్లో అప్‌లోడ్ చేస్తున్నారు. సోషల్ మీడియా మానిటరింగ్ టీమ్ దీన్ని గుర్తించింది. దీనిపై కోత్వాల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ వీడియోలు అప్‌లోడ్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను గుర్తించేందుకు మెటా నుంచి వివరాలు కోరినట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు టెలిగ్రామ్ ఛానళ్లలో ఈ వీడియోలు విక్రయిస్తున్నట్లు మరో కేసు నమోదైంది. వీటిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహాకుంభమేళాకు సంబంధించి అభ్యంతరకరమైన, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే సామాజిక మాధ్యమాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

జనవరి 13న మొదలైన మహా కుంభమేళా కార్యక్రమం ఈ నెల 26 వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. 26 నాటికి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసే భక్తుల సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత దీనికి 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తారు. ఈ నెల 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# వృద్ధురాలైన తల్లిని ఇంట్లో నిర్బంధించి.. భార్య, పిల్లలతో మహా కుంభమేళాకు

**- జార్ఖండ్‌లో ఓ కుమారుడి అమానుషం**

రాంచీ: జార్ఖండ్ రాష్ట్రంలో అమానవీయ సంఘటన చోటు చేసుకొంది. ఓ వ్యక్తి వృద్ధురాలైన తన తల్లిని ఇంట్లో నిర్బంధించి కుంభమేళాకు వెళ్లాడు. ఆకలితో అలమటిస్తున్న ఆమె కేకలు విన్న ఇరుగుపొరుగు బాధితురాలిని రక్షించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన రామ్‌గఢ్ జిల్లాలో చోటు చేసుకొంది. తల్లిని ఇంట్లోనే ఒంటరిగా వదిలి తాళం వేసి ఆమె కుమారుడు తన భార్య, పిల్లలతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లాడు. ఇంట్లో ఉన్న అన్నం, నీళ్లతో మూడు రోజుల పాటు ఆమె కాలం గడిపారు. ఆ తర్వాత ఇంట్లోని ఆహార పదార్థాలు నిండుకోవడంతో ఆకలితో అలమటించారు. రోజులు గడుస్తున్నా ఆమె కుటుంబం ఇంకా తిరిగి రాలేదు. దీంతో ఆకలి బాధ తాళలేక కేకలు వేశారు. అది విన్న ఇరుగుపొరుగు వాళ్లు వృద్ధురాలి ఇంటి తలుపులను పగలగొట్టి లోనికి వెళ్లారు. ఇంట్లో ఉన్న ఆమెను చూసి నిర్ఘాంతపోయారు. ఆకలికి తట్టుకోలేక ప్లాస్టిక్‌ను తినేందుకు ప్రయత్నించిన ఆమెను అడ్డుకుని, ఆహారం అందించారు. వృద్ధురాలి పరిస్థితి గురించి ఆమె కుమార్తెకు సమాచారమిచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బలహీనంగా ఉన్న ఆమెను ఆస్పత్రికి తరలించారు. అయితే ఆమె కుమారుడు మాత్రం తన చర్యలను సమర్థించుకున్నాడు. తాము బయలుదేరే ముందు ఆమెకు అన్ని సౌకర్యాలు సమకూర్చామని.. అప్పుడు తన తల్లి పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపాడు. ఈ ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

# భారత్‌లో టెస్లా.. అన్యాయమే!



అమెరికా దిగ్గజ ఈవీ కంపెనీ టెస్లా.. భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. షోరూంల ఏర్పాటుకూ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రణాళిక 'అన్యాయమే'నని వ్యాఖ్యానించారు. మస్క్ పక్కన ఉండగానే అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వీరద్దరూ కలిసి పార్టీ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్‌లోకి టెస్లా ఎంట్రీ ప్రణాళికలపై ట్రంప్ మాట్లాడారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మానుంచి లబ్ది పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం అసాధ్యంగా మారుతోంది. ఉదాహరణ భారత్తే..? ఇప్పుడు ఆయన (మస్క్) భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయనవరకు అది మంచిదే కావొచ్చు కానీ, అమెరికాపరంగా అది చాలా అన్యాయమైన నిర్ణయమే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**ఏప్రిల్‌కల్లా టెస్లా కార్యకలాపాలు**

ఈసందర్భంగా గతవారం భారత ప్రధాని మోదీతో భేటీని ట్రంప్ గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో విద్యుత్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోదీతో ప్రస్తావించినట్టు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతోపాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణయించినట్టు వెల్లడించారు.

ఇటీవల మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత ఆయనతో సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ సంస్థ భారత్‌లో నియామకాలు చేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే విక్రయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. అయితే, భారత్‌లో విద్యుత్ కార్ల తయారీపై టెస్లా ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

మరోవైపు, ఇటీవల భారత ప్రభుత్వం నూతన ఈవీ పాలసీని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. కార్ల తయారీ సంస్థలు దేశంలో కనీసం 500 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడంతో ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే దిగుమతి సుంకాలను 15శాతానికి తగ్గించేలా కేంద్రం కొత్త విధానం తీసుకొస్తోంది. ఈ పరిణామాల వేళ ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఆ బెదిరింపులకు భయపడం

## - ట్రంప్‌పై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర సుంకాలు, వలసదారుల బహిష్కరణపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ స్పందించారు. ఆయన చర్యలకు తాను భయపడేది లేదని స్పష్టంచేశారు. విలేకరుల సమావేశంలో ట్రంప్ హెచ్చరికలకు భయపడుతున్నారా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె ఈవిధంగా బదులిచ్చారు. ట్రంప్ చేసే డ్రగ్స్ ముఠాల కట్టడికి మిలిటరీ జోక్యం, వలసదారుల బహిష్కరణ, పరస్పర సుంకాల బెదిరింపులకు తాను భయపడటం లేదని షేన్‌బామ్ స్పష్టం చేశారు. తనకు మెక్సికన్ ప్రజల మద్దతు ఉందన్నారు. మెక్సికో సార్వభౌమత్వానికి భంగం కలిగించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామన్నారు. ఇదిలాఉండగా.. మెక్సికోపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలను నెలరోజుల పాటు నిలిపివేసిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై చర్చలు జరిపేందుకు ఇరుదేశాల అధికారులు ఈ వారం వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్టు తెలుస్తోంది.

అగ్రరాజ్యంలోకి ఫెంటానిల్ డ్రగ్ అక్రమ రవాణా, వలసదారుల చొరబాట్లను అడ్డుకోవడంలో కెనడా, మెక్సికోలు విఫలమయ్యాయని ట్రంప్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఆయా దేశాలపై 25 శాతం సుంకం విధిస్తానంటూ హెచ్చరించారు. అధికారం చేపట్టిన కొన్ని రోజుల్లోనే సుంకాలు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేశారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన కెనడా, మెక్సికోలు.. అమెరికా దిగుమతులపై సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యారు. తర్వాత సుంకాల విధింపును నెలరోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఈక్రమంలో మెక్సికో మాదక ద్రవ్యాలు ముఖ్యంగా పెంటానిల్ అక్రమ రవాణా, అక్రమ వలసదారుల చొరబాట్లను కట్టడి చేసేందుకు 10 వేలమంది సైన్యాన్ని ఉత్తర సరిహద్దుకు మెక్సికో తరలించింది. ఈ క్రమంలోనే ట్రంప్ పరస్పర సుంకాలను ప్రకటించారు.

# చైనాతో అమెరికా డీల్

## ట్రేడ్‌వార్ భయాలవేళ ట్రంప్ సిగ్నల్



దూకుడు నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. చైనా విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. డ్రాగన్‌తూ ట్రేడ్ డీల్ రూపుదాల్చే అవకాశం ఉందని తాజాగా వ్యాఖ్యలు చేశారు. 2000లోనే చైనాతో ఒక గొప్ప వాణిజ్య ఒప్పందం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ గుర్తుచేశారు. రెండు దేశాల మధ్య ట్రేడ్‌వార్ జరుగుతుందన్న ఆందోళనల వేళ అగ్రరాజ్య అధ్యక్షుడి నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.

ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన నోటిలో టారిఫ్ పదమే వినిపిస్తోంది. దానికి తగ్గట్టే మిత్రులు, శత్రువులు అనేతేడా లేకుండా అన్ని దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని తేల్చి చెప్పారు. వాణిజ్య లోటును తగ్గించుకోవడం కోసమే ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చైనానుంచి అమెరికాకు దిగుమతి చేసుకునే వస్తువులపై 10 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దానికి చైనా కూడా కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న బొగ్గు, ద్రవీకృత సహజ వాయువుపై (ఎల్ఎన్‌జి) 15 శాతం సుంకం విధిస్తున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలు చేయనున్నట్టు తెలిపింది. ఇలా ఒకరిపై ఒకరు పరస్పర సుంకాలు విధించుకుంటున్న తరుణంలో ట్రంప్‌నుంచి ఈ స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# టాయిలెట్‌కీ టైం.. దాటితే ఫైన్!

ఎక్కడైనా టాయిలెట్‌కు వెళ్లడానికి టైమ్ స్లాట్స్ ఉంటాయా..? ఆ పనికి రెండు నిమిషాలకు మించి వెళితే ఫైన్ విధిస్తారా..? పని ప్రదేశంలో క్రమశిక్షణ, మెరుగైన పనితీరు, విలువలు పెంచడానికి చైనాలోని ఓ సంస్థ ఈ రూల్స్ అమల్లోకి తెచ్చింది. 'టాయిలెట్ యూసేజ్ మేనేజ్మెంట్ రూల్' పేరిట ఫిబ్రవరి 11నుంచి అమలు చేస్తోంది. ఈనెల మొత్తం ఈ నిబంధనలు ఎలా అమలవుతున్నాయో చూసి, మార్చి ప్రారంభంనుంచి అధికారికంగా అమలు చేయనుందని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ప్రాచీన వైద్య సాహిత్యం 'హాంగ్ ది నై జింగ్' ఆధారంగా ఉద్యోగుల శ్రేయస్సు కోసం చైనా సంస్థ త్రీ బ్రదర్స్ మెషిన్ మాన్యుఫాక్చరింగ్ ఈ కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. ఉద్యోగులు టాయిలెట్లను వినియోగించుకోవడానికి కొన్ని టైమ్ స్లాట్స్‌ను కేటాయించింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ స్లాట్స్ దాటి అనుమతిస్తారు. అలాగే రెండు నిమిషాలు మాత్రమే బాత్రూమ్ వెళ్లాలి.

ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులు ఈ టైమ్ స్లాట్ దాటి వెళ్లేందుకు హెచ్ఆర్ అనుమతి తీసుకోవాలి. అక్కడ వెచ్చించిన సమయానికి తగ్గట్టుగా శాలరీలో కోత ఉంటుంది మరి. సీసీ కెమెరాల ద్వారా ఈ నిబంధల అమలును పర్యవేక్షిస్తోన్న సంస్థ.. వాటిని ఉల్లంఘించిన వారికి 100 యువాన్లు జరిమానా విధిస్తామని చెప్పింది.

ఈ రూల్స్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇవి కార్మిక చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని న్యాయవాది ఒకరు విమర్శించారు. తమ భద్రత, శ్రేయస్సుకు ముప్పుకలిగించే విధానాలపై ఫిర్యాదు చేసే హక్కు ఉద్యోగులకు ఉందన్నారు. "ఇది మేనేజ్మెంట్ తీసుకున్న పక్షపాత నిర్ణయం. ఆ విషయం ఎవరికైనా అర్థమవుతుంది. ఉద్యోగుల పట్ల ఆ సంస్థ అనుసరిస్తోన్న కఠిన వైఖరికి ఇది నిదర్శనం" అని పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు.



# ఐదు దోమలకు రూపాయిన్నర!



డెంగీ విజృంభణకు అడ్డుకట్ట వేసేందుకు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా సమీపంలోని ఓ గ్రామం వినూత్న వ్యూహం పన్నింది. గ్రామస్థులు ఎవరైనా అయిదు దోమలు (బతికున్నా, చనిపోయినా) లేదా దోమల లార్వాలను పట్టుకొని తీసుకొస్తే ఒక ఫిలిప్పీన్ పెసో (రూపాయిన్నర) బహుమతిగా ఇస్తామని బుధవారం ప్రకటించింది. ఫిలిప్పీన్స్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 1 వరకు 28,234 డెంగీ కేసులు నమోదైనట్టు ఇటీవల దేశ ఆరోగ్యశాఖ వెల్లడించింది. లక్షకు పైగా జనాభా ఉన్న అడిషన్ హిల్స్ పట్టణ గ్రామంలో డెంగీ జ్వరం సోకి ఇటీవల ఇద్దరు విద్యార్థులు మృతిచెందడంతో గ్రామ నాయకుడు కార్లిటో దోమలపై యుద్ధం ప్రకటించారు. దోమలు తీసుకొస్తే డబ్బులిస్తామని ప్రచారం చేయడంతో ఆ గ్రామంలో ఇప్పుడు డజన్లకొద్దీ దోమల వేటగాళ్లు బయలుదేరారు.

# భారతీయులు క్షేమమే..!



అమెరికా నుంచి బహిష్కరణకు గురైన అక్రమ వలసదారులను ఆ దేశ మిలిటరీ పనామాకు చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, అక్కడి హోటల్లో భారతీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ వచ్చిన వార్తలపై పనామా, నికరాగ్వా, రోస్టారికా దేశాల్లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. వారి పరిస్థితి గురించి వివరించింది. "అమెరికా నుంచి భారతీయులు పనామాకు సురక్షితంగా చేరుకున్నారు. ఈ విషయాన్ని అక్కడి అధికారులు తెలియజేశారు. హోటల్లో వారికి అన్ని వసతులు సమకూర్చారు. ఎలాంటి ఇబ్బందీ లేదు. ఆతిథ్య ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం" అని భారత కార్యాలయం తెలిపింది. కాగా.. తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొరడా ఝుళిపించారు. భారతీయులతో సహా మధ్య ఆసియా దేశాల నుంచి వచ్చిన అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించారు.

ఆయన ఆదేశాలతో అమెరికా మిలిటరీ ఇప్పటికే పలువురు భారతీయులను వెనక్కి పంపించింది. ఈక్రమంలోనే భారత్‌తో సహా పలు దేశాల అక్రమ వలసదారులను తమ దేశంలోకి తీసుకుంటున్నట్టు పనామా ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్కడ వారందరికీ ఒక హోటల్లో బస ఏర్పాటు చేసింది. అయితే వారిలో 40 శాతం మంది తిరిగి తమ స్వదేశానికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. అయితే, బహిష్కరణకు గురైన వారిని హోటల్లో నిర్బంధించారంటూ వచ్చిన వార్తలను పనామా ఖండించింది. వలసదారులను ఉంచుతున్న హోటల్ పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఉందని వెల్లడించింది. ఈక్రమంలోనే ఊహాగానాలపై తాజాగా స్పందించిన భారత ఎంబసీ ఈ వ్యాఖ్యలు చేసింది. వారి శ్రేయస్సే తమకు ముఖ్యమని అందురూ పనామా అధికారులతో కలిసి పనిచేస్తున్నామని స్పష్టం చేసింది.

# టైటిల్ వేట మొదలు!

- శుభ్‌మన్ గిల్ శతకం
- బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్లతో టీమిండియా గెలుపు
- భారత్ ఘన విజయం
- ఛాంపియన్స్ ట్రోఫీలో శుభారంభం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ -2025 టైటిల్ వేటను టీమిండియా ఘనంగా ఆరంభించింది. గురువారం దుబాయ్ వేదికగా ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. ముందుగా బౌలింగ్‌లో మహమ్మద్ షమీ 5 వికెట్లతో నిప్పులు చెరగగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్ శతక్కొట్టాడు. ఆఖరివరకు క్రీజులో నిల్చొని విజయాన్నందించాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులకు కుప్పకూలింది. టౌహిడ్ హృదయ్(118 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 100) సెంచరీతో రాణించగా.. జాకెర్ అలీ(114 బంతుల్లో 4 ఫోర్లతో 68) హాఫ్ సెంచరీతో అతనికి అండగా నిలిచాడు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ(5/53) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా.. హర్షిత్ రానా(3/31) మూడు, అక్షర్ పటేల్(2/43) రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం భారత్ 46.3 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(129 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 101 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రోహిత్ శర్మ(36 బంతుల్లో 7 ఫోర్లతో 41), కేఎల్ రాహుల్(47 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్ రెండు వికెట్లు తీయగా.. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్ తలో వికెట్ పడగొట్టారు.

### అదిరిపోయే ఆరంభం..

సాధారణ లక్ష్యచేధనకు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడినా..ఆ తర్వాత వరుస బౌండరీలతో విరుచుకుపడ్డారు. తంజిమ్ హసన్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ కొట్టిన పుల్ షాట్ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా ఆడే క్రమంలో టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఔటయ్యాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.





### శుభ్‌మన్ గిల్ సెంచరీ..

*పవర్ ప్లే అనంతరం భారత పరుగుల వేగం తగ్గింది. పిచ్ నెమ్మదిగా మారడంతో విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డారు. కోహ్లీ అయితే తానాడిన 35వ బంతికి బౌండరీ సాధించటం గమనార్హం. ఆ వెంటనే లెఫ్టార్మ్ స్పిన్నర్ రిషద్ హుస్సేన్ బౌలింగ్‌లో కోహ్లీ(22) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి అయ్యర్ రాగా.. శుభ్‌మన్ గిల్ 69 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేగంగా పరుగులు చేయాలనే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్(15), అక్షర్ పటేల్(8) ఔటయ్యారు.*

*కేఎల్ రాహుల్‌తో కలిసి ఆచితూచి ఆడిన శుభ్‌మన్ గిల్ 125 బంతుల్లో సెంచరీ సాధించడంతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను జకేర్ అలీ నేలపాలు చేయడం టీమిండియాకు కలిసొచ్చింది. సిక్సర్‌తో రాహుల్ ఈ మ్యాచ్‌ను ముగించడం విశేషం.*

## 11 వేల క్లబ్‌లో రోహిత్

### చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా (261 ఇన్నింగ్స్) 11వేల పరుగుల మైలురాయి అందుకున్న రెండో బ్యాటర్‌గా హిట్ మ్యాన్ నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ టాప్‌లో ఉన్నాడు. అతను 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో 36 బంతుల్లో 7 ఫోర్లతో 41 పరుగులు చేసిన రోహిత్ తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. అయితే 13 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద 11 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ రికార్డు అందుకున్న నాలుగో భారత ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్‌గా ఈ ఘనత అందుకున్న పదో బ్యాటర్. 270 మ్యాచ్‌లు, 261వ ఇన్నింగ్స్‌లో రోహిత్ 11 వేల మార్క్‌ను దాటాడు. రోహిత్ భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో గంగూలీ (11,363 పరుగులు)కి సమీపంలో ఉన్నాడు. అతడికి అధిగమిస్తే మూడో స్థానానికి చేరుతాడు. అదే విధంగా రోహిత్ వన్డేల్లో అత్యధిక సిక్సులు బాదిన జాబితాలో రెండో స్థానంలో (338 సిక్సులు) ఉన్నాడు. టాప్ ప్లేస్‌లో ఉన్న పాకిస్థాన్ ఆటగాడు షాహిద్ అఫ్రిది (351)ని త్వరలో అధిగమించే అవకాశం ఉంది.

***సచిన్ రికార్డ్ బద్దలు..***

261 వన్డే ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డ్‌ను రోహిత్ అధిగమించాడు. మాస్టర్ బ్లాస్టర్ 276 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు. రికీ పాంటింగ్(286), సౌరవ్ గంగూలీ(288), జాక్వస్ కల్లీస్(293) టాప్-6లో కొనసాగుతున్నారు.

***శ్రీలంక రికార్డ్ బద్దలు***

వన్డేల్లో భారత్ తరఫున 11 వేల పరుగుల క్లబ్‌లో చేరిన నాలుగో బ్యాటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. తద్వారా శ్రీలంక పేరిట ఉన్న అరుదైన రికార్డ్‌ను టీమిండియా అధిగమించింది. వన్డేల్లో 11వేల పరుగులు చేసిన అత్యధిక బ్యాటర్లు కలిగిన దేశంగా భారత్ నిలిచింది. ఇప్పటి వరకు ఈ రికార్డ్ శ్రీలంక పేరిట ఉండగా.. భారత్ అధిగమించింది. శ్రీలంక తరఫున కుమార సంగక్కర, మహేళ జయవర్దనే, సనత్ జయసూర్య ఈ ఫీట్ సాధించారు. భారత్ తరఫున సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, సౌరవ్ గంగూలీతో పాటు రోహిత్ శర్మ 11 వేల క్లబ్‌లో చేరడంతో భారత్‌కు ఈ ఘనత దక్కింది.

***రోహిత్ ఒకే ఒక్కడు..***

భారత్ తరఫున అత్యధిక ఐసీసీ టోర్నీలు ఆడిన ఆటగాడిగానూ రోహిత్ శర్మ నిలిచాడు. హిట్ మ్యాన్‌కు ఇది 15వ ఐసీసీ టోర్నీ. ఈ క్రమంలో అతను యువరాజ్ సింగ్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీలను అధిగమించాడు. రోహిత్ శర్మకు ఇది మూడో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ. ఇప్పటి వరకు హిట్ మ్యాన్ మూడు(2015, 2019, 2023) వన్డే ప్రపంచకప్‌లు ఆడాడు. 9 టీ20 ప్రపంచకప్‌లు ఆడాడు.

## వన్డేల్లో 200 వికెట్లు సాధించిన షమీ



ఛాంపియన్స్ ట్రోఫీ తొలిమ్యాచ్‌లో భారత పేసర్ మహ్మద్ షమీ ఐదు వికెట్లతో విజృంభించడంతో బంగ్లాదేశ్ 228 పరుగులకే ఆలౌట్ అయింది. బంగ్లాపై (5/53)తో చెలరేగిన షమీ ఒక ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. షమీ కేవలం 104 మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు.133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా షమీ మరో రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు.

## 87 సెకన్లలో ఓవర్ పూర్తి

### - రవీంద్ర జడేజా రికార్డ్!

*టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ జడేజా అరుదైన రికార్డ్ సాధించాడు. మెరుపు వేగంతో 87 సెకన్లలోనే ఓవర్ పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వన్డే మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చేరి మరో ఘనత సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో జడేజా ఈ ఘనత అందుకున్నాడు.*

*2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఎక్కువ ఐసీసీ ఈవెంట్లలో పాల్గొన్న జడేజా.. 200 వన్డే మ్యాచులకు పైగా ఆడిన మూడో భారత క్రికెటర్‌గా (యాక్టివ్ ప్లేయర్స్‌లో) నిలిచాడు. విరాట్ కోహ్లీ 298 వన్డే మ్యాచులు, రోహిత్ శర్మ 269 మ్యాచులు ఆడాడు. ఓవరాల్‌గా ఈ జాబితాలో సచిన్ తెందుల్కర్ 463 మ్యాచులతో అగ్రస్థానంలో ఉండగా, ధోనీ 347, రాహుల్ ద్రవిడ్ 340, మహ్మద్ అజారుద్దీన్ 334, గంగూలీ 308, యువరాజ్ సింగ్ 301 మ్యాచులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.*

*జడేజా కెరీర్..*

*జడేజా 2008 అండర్ 19 వరల్డ్ కప్ గెలిచాక, 2009లో తన వన్డే అరంగేట్రాన్ని చేశాడు. అది జరిగిన*



*2 రోజులకే టీ20ల్లోనూ ఎంట్రీ ఇచ్చాడు. 2012లో ఇంగ్లాండ్‌పై తొలి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. 2011 వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్‌లో అతడు భాగం కాకపోయినప్పటికీ.. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకంగా వ్యవహరించాడు. అలానే 2024 విజేతగా నిలిచిన టీమిండియాలోనూ భాగస్వామ్యమయ్యాడు. ఆ తర్వాత టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. కేవలం టెస్టులు, వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఇప్పటివరకు అతడు కెరీర్ లో 80 టెస్టులు, 200 వన్డేలు, 74 టీ20లు ఆడాడు.*



## ప్రామిస్.. మంచి కథలే చేస్తా

విశ్వక్‌సేన్ ప్రయోగం 'లైలా' ఫెయిలవ్వడంతో.. ఫ్యాన్స్‌ను ఉద్దేశించి విశ్వక్ ఓ ప్రామిస్ చేశాడు. 'నా సినిమాలపై నమ్మకంతో ఇంతకాలం ఆదరించిన ఫ్యాన్స్‌కి థాంక్స్. ఇకపై కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటాను. ఎలాంటి వల్గారిటీ లేని కామెడీ చేస్తానని ప్రామిస్ చేస్తున్నా' అంటూ ఓ స్టేట్‌మెంట్ వదిలాడు విశ్వక్. మాస్ కా దాస్‌గా ఒక ఇమేజ్ తెచ్చుకున్న విశ్వక్ నుంచి తాజాగా వచ్చిన చిత్రం 'లైలా'. దర్శకుడు రామ్ నారాయణ్ తెరకెక్కించిన సినిమా కంటెంట్‌పరంగా వీక్ అన్న టాక్ తెచ్చుకుంది. ప్రేక్షకులు కూడా సినిమాను రిజెక్ట్ చేశారు. దీంతో బాక్సాఫీస్ దగ్గర విశ్వక్ స్టయిల్ హడావుడి లేకుండానే వెనక్కి వెళ్లిపోయింది. ఈ సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్న విశ్వక్ సైతం.. రిజల్ట్‌తో అప్‌సెట్ అయ్యాడు. అనూహ్య ఫలితంపై స్పందించిన విశ్వక్ –ఇకపై మంచి కథలతోనే సినిమాలు చేస్తానని ప్రామిస్ ప్రకటన చేశాడు. సక్సెస్‌తోపాటు ఫెయిల్యూర్స్‌లోనూ తోడున్న అభిమానులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని పేర్కొంటూ... ఇకపై తన సినిమాలు చూసి అభిమానులు కాలర్ ఎగరేసుకునేలా ఉంటాయని కూడా ఓ గట్టి నమ్మకాన్ని ఇవ్వడానికి విశ్వక్ ప్రయత్నించాడు.




## బాలయ్యను ఢీకొట్టేదెవరంటే..?



ఇటీవలి 'డాకు మహారాజ్' సహా వరుస హిట్లు కొడుతున్న నందమూరి బాలకృష్ణ.. ప్రస్తుతం అఖండ–2పై వర్క్ చేస్తున్నారు. బాలయ్యతో టాప్ హిట్ పెయిర్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న బోయపాటి శీను తెరకెక్కిస్తున్న 'అఖండ 2'పై అంచనాలు అంతకంతకూ పెరుగుతుంటే.. బాలయ్య సైతం ఆ ప్రాజెక్టుమీదే అంతే కాన్‌సన్‌ట్రేషన్‌తో ఉన్నట్టు ఇండస్ట్రీలో వినిపిస్తోంది. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న టైంలో.. అంచనాలను పెంచుతూ అపడేట్‌లు ఇస్తూనే ఉన్నారు. ఈ సినిమాపై ఇప్పుడొక సాలిడ్ బజ్ వినిపిస్తుంది. చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్‌దత్ కూడా కనిపిస్తాడని. విలన్ రోల్‌లో సంజయ్ కనిపించనున్నారన్న టాక్ మళ్లీ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. అయితే, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. బాలయ్యనుంచి ఇటీవలే భారీ గిఫ్ట్ అందుకున్న సంగీత దర్శకుడు థమన్ ప్రాజెక్టు కోసం ప్రాణం పెడుతున్నాడన్న చర్చా లేకపోలేదు. హీరోయిన్‌గా సంయుక్త మీనన్ కనిపించనుంది. 14 రీల్ ప్లస్ నిర్మిస్తోన్న ప్రాజెక్టు సెప్టెంబర్ 28న పాన్ ఇండియా భాషల్లో ఆడియన్స్ ముందుకు రానుంది.

## యాక్షన్ సీన్ పిక్‌తో అప్‌డేట్

ఎన్టీఆర్ –ప్రశాంత్‌నీల్ కాంబోలో మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న భారీ బడ్జెట్ సినిమా మొదలైందన్న విషయాన్ని చిత్రబృందం వెరైటీగా అనౌన్స్ చేసింది. భారీ అంచనాలున్న సినిమా కోసం ఫ్యాన్స్ ఎగ్జైటెడ్‌గా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. సినిమా ఓపెనింగ్ షూట్‌లో ఎన్టీఆర్ లేకుండానే షెడ్యూల్ స్టార్స్ చేసిన దర్శకుడు ప్రశాంత్ నీల్ – భారీ యాక్షన్ సీన్‌లో 3వేల మంది జూనియర్ ఆర్టిస్టులను కంట్రోల్ చేస్తున్న పిక్‌ను బయటకు వదిలారు. అంటే, సినిమా షూట్ మొదలైందన్న విషయాన్ని చెప్పకనే చెప్పారు. ఎన్టీఆర్ లేకుండా 3000మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ప్రశాంత్ నీల్ భారీ యాక్షన్ సీన్ చేస్తున్న పిక్ ఇదే. దీనిపై మేకర్స్ అఫీషియల్ అప్డేట్ ఇస్తూ.. షూట్ మొదలైందని కన్ఫర్మ్ చేశారు. సో, మొత్తానికి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ మొదలైంది. ఈ భారీ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తోన్న విషయం తెలిసిందే.



## కుంభమేళాకు వెళ్తున్న తమన్నా ఘోరీ!



దేశం నలుమూలలా భక్తిభావంతో వినిపిస్తోన్న మాట –కుంభమేళా. కోట్లాది హిందువులు కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. అనేకమంది సినీ ప్రముఖులూ పాల్గొంటున్నారు. ఈ కుంభమేళాలో మొదటిసారి ఒక టీజర్ రిలీజ్ కాబోతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మెయిన్ లీడ్‌లో దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న సినిమా "ఓదెల 2". గతంలో ఓటీటీ హిట్ సినిమా ఓదెలకి సీక్వెల్‌గా వస్తున్న చిత్రంలో తమన్నా అఘోరీగా కనిపించనుంది. ఈ నేపథ్యంలో టీజర్‌ని కుంభమేళాలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్ చేసినట్టు వినిపిస్తోంది. ఫిబ్రవరి 22న టీజర్‌ని విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. కుంభమేళా వేదికగా రిలీజ్ చేసే టీజర్ ఎలా ఉంటుందో చూడాలి. అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చిన చిత్రాన్ని ఎప్పుడు విడుదల చేసేదీ త్వరలోనే చెప్తామంటున్నారు మేకర్స్.

## 'కూలీ'కి అదే స్పెషల్!

కోలీవుడ్‌నుంచి భారీ హైప్ సెట్ చేసుకున్న సినిమాల్లో రజనీ–లోకేష్ కాంబో ప్రాజెక్టు 'కూలీ' ఒకటి. ఎన్నో అంచనాలున్న సినిమా షూటింగ్ దాదాపు పూర్తైంది. ప్రాజెక్టుపట్ల ఆడియన్స్‌ని అట్రాక్ట్ చేసేందుకు తాజాగా ఓ బజ్‌ని బయటకు వదిలారు. లోకేష్ కనగరాజ్ ఓ క్రేజీ సీక్వెన్స్ డిజైన్ చేశాడని,'ఫన్ మోడ్ ప్లాన్' కూలీకి ప్రాణమన్న టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఈ సినిమాకు.. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చిన సినిమాలకు ఎలాంటి లింక్ లేకున్నా.. వాటిలో ఉన్నలాంటి కొన్ని సీన్స్‌ని ఫన్‌గా చూపించి ఎంటర్‌టైన్‌చేయడానికి లోకేష్ కనగరాజ్ ప్లాన్ చేశాడన్నది సారాంశం. అది ఎంతవరకు అన్నది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అనిరుథ్ సంగీతం అందిస్తున్నాడు. రజనీ సినిమా కనుక బడ్జెట్ పరిమితులు లేకుండా.. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది.

## వార్-2.. విధ్వంసమేనా?



ప్రస్తుతం ఇండియన్ సినిమాలో బిగ్గెస్ట్ మాస్ మల్టీస్టారర్ ఏదీ అంటే ఠక్కున వినిపించే ప్రాజెక్టు నేట్ –వార్ 2. బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్, టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కాంబోలో దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న సెన్సేష నల్ మల్టీస్టారర్ ఇదే. థియేటర్లకు సినిమా ఎప్పుడొచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర విధ్వంసమేనన్నంత రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ సినిమాపై తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. వార్–2 డైలాగ్ రైటర్ అబ్బాస్ టైర్ వాలా చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతోంది. 'వార్ –2 దాదాపు పూర్తైంది. ఆగస్ట్‌కే ఆడియన్స్ ముందుకు రావొచ్చు' అంటూ చేసిన కామెంట్స్‌తో పరిశ్రమలో చర్చ మొదలైంది. సో, వార్ 2 ఆన్ టైం రాబోతుందన్న మాట. దీనిపై మేకర్స్ అఫీషియల్ అప్‌డేట్ ఏమిస్తారో చూడాలి!